ఈనాడు
జోగులాంబ గద్వాల

ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

చేప గట్టెక్కింది..

రైతుకే చేటొచ్చింది

- చెరువుల్లో చుక్కనీరు లేకుండా వదిలేశారు
- గతేడాది నిర్వాకంతో ఖరీఫ్ సాగు వెలవెల
- 40 వేల ఎకరాల్లో వరికి దూరమైన రైతులు



గతేడాది చేపలు పట్టటం కోసం ఖాళీ చేసిన పార్చెర్ల చెరువులో ఇప్పటికీ నీటిచుక్క లేని దృశ్యం

న్యూస్‌టుడే, ధరూర్

'ఎత్తిపోతల పథకాల ద్వారా జలాశయాలు నింపి, వాటి నుంచి చెరువులకు నీటిని వదిలి సెంటు భూమి కూడా ఖాళీగా లేకుండా సాగును చేపట్టటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది.. దీనికి అవసరమైతే ఎన్ని వేల కోట్లయినా ఖర్చు చేస్తం.. చెరువుల్లో నిండుగా నీళ్లుండేలా చూసి, రైతులకు సాగు నీరిస్తం' అన్న భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీశ్ రావు మాటలు జోగులాంబ గద్వాల జిల్లాలో స్థానిక అధికారుల నిర్వాకంతో తుస్సుమంటున్నాయి. మంత్రి చెప్పినట్టే ఎత్తిపోతల పథకాల నీటితో నిండి జలకళ సంతరించుకున్న చెరువుల్లోని నీటిని చేపలవేట కోసం వృథాగా వదిలేయడంతో ఈ దుస్థితి ఏర్పడింది.

'నిండుగా ఉన్న చెరువులతో మత్స్యకారులకు స్వయం ఉపాధి కల్పించటం కోసం ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తం.. అవసరమైతే వాటికి దాణా కూడా మేమే ఇస్తం.. పెంచి పెద్దగా చేసిన చేపలను అమ్ముకొని మత్స్యకారులు బాగుపడేలా ఉపాధి చూపిస్తం'.. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్ జోగులాంబ జిల్లాకు వచ్చిన సమయంలో చెప్పిన మాట ఇది.

ఇద్దరు మంత్రుల మాటలు వినేందుకు ముద్దుగానే ఉన్నా.. గతేడాది అటు చిన్ననీటిపారుదల శాఖ అధికారులు, ఇటు మత్స్యశాఖ అధికారుల మధ్య చిన్న సమన్వయ లోపం వల్ల ఈ ఏడాది ఒక్క చెరువులోనూ చుక్క నీరు లేని పరిస్థితి జోగులాంబ గద్వాల జిల్లాలో నెలకొంది. మంత్రి మాట ప్రకారం.. గతేడాది నిండిన చెరువుల్లో చేపలు వదిలారు. ఎదిగిన చేపలను పట్టటం కోసం ఆయా గ్రామాల మత్స్యకార సొసైటీలు స్థానిక చెరువుల్లో ఉన్న నీటిని గడచిన జనవరి నెలలో ఇష్టానుసారం వదిలేశారు. చెరువుల్లో నీటినిల్వ తగ్గించటం కోసం నీటిని యథేచ్ఛగా వదిలేసి.. చేపలు పట్టుకొని అమ్మేసుకున్నారు. చెరువుల్లో ఉన్న నీరు ఖాళీ కావటంతో ఈ ఖరీఫ్‌లో చెరువుల కింద సాగు చతికిలబడింది. సరైన వర్షాల్లేక.. చెరువుల కింద బోర్లలో జలమట్టాలు తగ్గి వరి సాగుచేసే రైతులు చతికిలపడిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. నెట్టెంపాడు పథకం సంగతి పక్కన పెడితే.. చెరువుల్లో ఉన్న నీరు ఖాళీ అయిన కారణంగా ఖరీఫ్‌లో చెరువుల కింద

..మిగతా 3లో



గద్వాల కలెక్టరేట్ ఆవరణలో మట్టి వినాయకుడిని పూజిస్తున్న కలెక్టర్ రజత్‌కుమార్ సైని

పార్వతీ తనయుడికి ప్రణతి

16లో..

ఈతరం క్లబ్

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

మంచి వక్తగా మారండి!

16లో..

1,85,387 మంది మహిళలకు

బతుకమ్మ చీరలు



- పద్దెనిమిదేళ్లు దాటిన అందరికీ..
- చౌక దుకాణాల ద్వారా పంపిణీ
- ఏర్పాట్లలో రెవెన్యూ అధికారులు

రాజోలి కథనం 3లో..

EENADU CLASSIFIEDS

PERSONAL MESSAGE

BIRTHDAY GREETINGS



AGRIBUSINESS

POULTRY

గొర్రెపొటేళ్ళు అమ్మబడును, మ.నగర్ జిల్లాలో 20 కిలోల గొర్రెపొటేళ్ళు అమ్మకానికి కలవు, సరసమైన ధరకే ఆర్యోగ్యకరమైన గొర్రెపొటేళ్ళు అమ్మబడును, వెంకట్ 9573784231, 7799591100.

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Value Cars: All types of cars Buying, Selling and Exchange park & Sale also available Srinivasa colony, Mahabubnagar Cont: 9985327274, 9440415599.

Bharat Auto Consultants, Srinivasa Colony, Hyd Road, MBNR. Cell 9885736990, 08542-271990. Verna SX 078,11, omni 01, 11, Martuhi 800, 2008, Alto LXI 2010, Alto 800 14,Zen Estilo 2012 , indito TPI, 2006, 09, Xcent 2016, Wagon LXI 2012, Tavera 2010, Skoda 2008,, Manja 2010, Dzire 2012, 15, Indica 2008, Vista 2012, Xyllo 2010, I 20 2011, Bolero 2011, Innova 2009, Safari 2013, Fortuner 2010 Logan 2011.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 9849978524.

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

పట్టణ, మండల కేంద్రాలలో గల (T) mee-seva TS Online, SBI, Counters, Internet cafe లలో మొబలగు online సేవలు అందించే కేంద్రాలలో GST SUVIDHA KENDRA లను ప్రారంభించి అదనపు ఆదాయాన్ని ప్రారంభించండి. Cell 9666282900, MBNR.

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజిల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

మనం నిత్యం వాడే నిత్యావసర వస్తువులు మనం కొరుకున్న బ్రాండ్స్‌నే మార్కెట్టింగ్ చేస్తూ ఆదాయం కల్పిస్తున్న ఏకైక కంపెనీ సూపర్ మార్కెట్స్. గృహిణిలు, చిరుద్యోగులు, నిరుద్యోగులు, MLM లీడర్స్, సంప్ర: 7013931125/9908194901.

FOR SALE

SALE/LEASE

Full Fledged, Profit Making 50 Bedded Spacious Hospital with Modern Operation Theatres, Special Rooms and Spacious General Wards. Situated in Prime Locality, Kurnool Town, Kurnool (Dist), Andhra Pradesh. Available for Sale/Lease. Interested Parties may send their particulars Box No. 716, C/o. EENADU, Munagalapadu (V), Kurnool (Dt.), Andhra Pradesh.

EDUCATION

NIFS Admissions Best Fire & Safety Training Institute Q: 10th to any Degree, coureses offerd Diploma/PG Diploma in Fire & Safety 1 year, Diploma/PG Diploma in HSE 1 Year, B.SC, Fire & Industrial Safety, 3 Years. MBA (Safety & Management) 2 Years. For Admissions. Cont. 040-27718866/7207201556.

COACHING CENTRES

25 సం॥ అనుభవం గల అధ్యాపకులచే నవోదయ/ సైనిక్ స్కూల్/ గురుకుల కోచింగ్. వివేకానంద స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, అలంపూర్ x రోడ్స్, 96037 35935, 98855 77742.

FURNITURE & FURNISHING

టేకు దూలాలు సైజ్ కట్టెలు:, పాత ఇల్లు కూలగొట్టబడి తీసిన టేకు దూలాలు 20 కట్టెలు వంద వరకు, మరియు పాత బండలు అమ్మబడును. కావాల్సిన వారు సంప్ర: 9052220363.

INDUSTRY

MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మొల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 9100720757

PROFESSIONAL SERVIES

ASTROLOGY


ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

క్రొత్త ఇంటి ప్లానులు + స్టీల్ డిజైన్ + ఎలివేషన్ 100% వాస్తు రెస్పాన్సిబిలిటీ నాది అని వ్రాసిస్తున్న ఏకైక ప్లానర్ - ప్రకాష్ (గౌరు తిరుపతి రెడ్డి గారి శిష్యుడు) ✆ 9290282070.

NUMEROLOGY

న్యూమరాలజీ నేర్పబడును పేరు కరెక్షన్ చేయబడును. వాస్తు చూడబడును/ నేర్పబడును. సంప్రదించండి: కె.శ్రీనివాస్ రెడ్డి ✆ 8309096407/ 7702340130

REAL ESTATE



HOUSE FOR SALE

Nadargul Beside MVSR Engineering College, Gated Community, 2BHK Dlx Indp Houses @ TCS-Adibatla. Ph: 9010802727

Good news for Retired People. మొదటిసారిగా బెంగుళూరు హైవే నందు కొత్తూరుకి దగ్గరలో ఇండిపెండెంట్ రిటైర్‌మెంట్ హోమ్స్ 200 sq yds లో 600 చ.అ. బిల్డింగ్ ఫర్నిచర్‌తో కలిపి కేవలం 13,50,000/- మాత్రమే Special Discount for Groups for 100 Customers upto 31st Aug-17. సంప్రదించండి ✆ 84648 50159.

డబుల్ బెడ్‌రూమ్స్+హాల్+కిచెన్ 133 గజాలలో ఉత్తరం ఫేసింగ్, పిజెపి క్యాంప్ వెనక, దేవేందర్ కాలనీ, గద్వాలలో గల ఇల్లు అమ్మబడును. Cont. 8179728168, 9642435113.

Housae for sale 100 % (వాస్తు) Teachers Colony, Near water tank దగ్గర భవనం G+2, 4 డబుల్ బెడ్‌రూమ్స్ 2 single bed rooms భవనం అమ్మకానికి కలదు. 9440295931. 8374098399.

జోగుళాంబ గద్వాల జిల్లాలోని కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా న్యూహౌసింగ్ బోర్డుకాలనీ గద్వాలలో ఉన్న 2BHK (MIG 2/171) గల ఇల్లు అమ్మకమునకు కలదు, Cell: 9440092223, 9121680298.

మహబూబ్‌నగర్ జిల్లా నడిబొడ్డున 70 గజాల ఇల్లు అమ్మబడును. 24 గంటల వాటర్ సౌకర్యం రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్ సంప్ర: 9493231526, 738282727.

HOUSES FOR SALE

2 BHK Independent Houses @ Shadnagar Municipality

With all developments Gated Community Bank Loan available

Contact **7286048945**

LAND FOR SALE

9.8 Acres of clear Deed land available in Mahabubnagar main town, Less than 0.5 KM from Collector's office. 60' feet wide road with East facing entrance.2 Acres of slot also can be considered for intersted Parties. Direct Accessibility form main road from East. Cont. 9848636131, 9848623513.Email. tirupatirao.63@gmail.com

0.29 Acres/1400 yards of land available in Mahabubnagar Main Town, less than 0.5 KM form Collectors's Office. 60' feet wide road with East facing entrance. Cont. 9848636131, 9848623513, Email: tirupatirao.63@gmail.com.

3.22 Acres of totally fenced land in Mahabubnagar to Hyderabad Highway (NH167), which is 400mtrs away from main Road at Appannapally/MBNR town. ✆9848623513.

44.37 Acres of Nala convert-ed land in Makthal to Raichur Highway, Which is 10KM's away from Makthal town. ✆9848623513.

0.67 Acres/3400 Yards of land available in Mahabubnagar Main town, Less than 0.5 KM from Collector's office, 60' feet wide road with East facing Entrance, Cont. 9848636131, 9848623513. Email. tirupatirao.63@gmail.com

PLOT FOR SALE

Open Plots for sale at Annaram gate shadnagar Offer Price 3000 per sqyd DTCP Layout, Gated Community, BT Roads, Park ✆ 9289569289.

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

222 Sq యార్డ్స్ సరస్వతమ్మ లేఔట్ (వెంకటేశ్వర కాలనీ) Jadcherla కల్వకుర్తి రోడ్ 4th బిట్ అమ్మకానికి కలదు. 9703613300.

నాగర్‌కర్నూల్ జిల్లా యందు Open Plots, Lands మరియు ఇండ్లు కొనబడును & అమ్మబడును. 8790804284/ 9908511353

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తారామతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

నాగర్‌కర్నూల్ పట్టణం నందు బస్టాండ్‌కు దగ్గరలో రామ్‌నగర్ కాలనీ నందు 200 చ.గ. తూర్పు, దక్షిణము రోడ్డుగల ప్లాటు అమ్మబడును, సంప్ర: 8522932570, 9492766566.

హైద్రాబాద్‌లో కోహెడ, తొర్రూర్, సాగర్ పంపు, బాటసింగారం, మజీద్‌పూర్, గుంతపల్లి, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945/ 9393523941

షాద్‌నగర్ 240+240=480 Sq.Yd H/W/S 40 Feet Roadలో ప్లాట్లు Sale Hyd రిసేల్ ప్లాట్లు కొనబడును.అమ్మబడును. ✆ 9391271116

షాద్‌నగర్ మున్సిపాలిటీలో HMDA అప్రూవ్డ్ లేఅవుట్‌లో గ॥ 2999/- కే 75% బ్యాంక్‌లోన్ సౌకర్యంతో ప్లాట్లు & యాదగిరిగుట్టలో హైవే ఫేసింగ్ DTCP లేఅవుట్స్‌లో ప్లాట్లు EMI అవకాశం ✆ 9701918800

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265

షాద్‌నగర్ సిటీలో చాన్స్, ప్లాట్లు, వెంచర్లు ఈస్ట్ సౌత్ ఫేసింగ్ అమ్మబడును. 9494019108/ 9490748338

శ్రీశైలం హైవే ఆమన్‌గల్ హైవే ఫేసింగ్ శ్రీసంపద Dev. వారి DTCP లేఅవుట్ ముచ్చర్ల ఫార్మసిటి ORR దగ్గరలో తక్కువ ధరకు ప్లాట్లు కలవు. EMI. 9848341921.

యం.నగర్ టౌన్ క్రిష్టియన్‌పల్లి ఈనాడు ఆఫీస్ ప్రక్కన 200గ॥ల తూర్పుప్లాటు అమ్మబడును. LRS కలదు. రోడ్డుకు అతి దగ్గర ఉన్నది. ✆ 9441076040

యం.నగర్ ఏనుగొండలో పోచమ్మ కాలనీ బోర్డు నుండి కొద్ది దూరం సాగర్ కాలనీ రోడ్డులో తూర్పు ఫేస్ మంచి సైజ్, వాస్తు గల 214 గజాల ప్లాటు అమ్మబడును. కావలసిన వారు సంప్ర: 9059506979.

భగిరథ కాలనీ మెయిన్ రోడ్డుకు దగ్గరలో 700 గ॥లు గల 40x45 సౌత్ ఫేస్ ప్లాట్ మొత్తం లేదా భాగాలుగా అమ్మకానికి కలదు. 9963012222.

మ.నగర్ జిల్లా జములమ్మ గుడికి దగ్గర 150 గజాల Plot తూర్పు ముఖం ముందర 30 Ft రోడ్ కలదు. LRS కట్టబడింది. PH. 9542951813, 9441592479.

యం.నగర్ టౌన్ ఏనుగొండ దగ్గర 30x45 =150 చ.గజాల తూర్పు మరియు 30x65=216.6 చ.గ ఉత్తరం తప్ప మిగిలిన దిక్కులు గల ప్లాట్ అమ్మబడును. LRS కలదు. PH. 9989939518.

MBNR to జడ్చర్ల మెయిన్ రోడ్డులో అప్పన్నపల్లి దగ్గర స్టార్ మోటార్స్ పక్కన 548, 490, 166, 166 గజాలు గల 4 కమర్షియల్ ప్లాట్లు అమ్మబడును. సెల్ 9963832600

జడ్చర్ల హౌసింగ్ బోర్డు ముందు మహబూబ్‌నగర్ రోడ్డులో 200 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర: 7995010491

LEASE/RENT

Premises with Furniture, Computer etc, Suitable 4 insti-tute, Finance/Chitt Fund,& Real Estate, Office, for lease/Sale Con. 9573484110.

LEASE/SALE

2 Commercial Property Sale/ Rent 1.) 300 Sqyds G+1 2.) 250 Sqyds 40' Facing With One Shutter in Market ✆ 9652814755

TOLET

యం.నగర్ టౌన్‌లో గాయత్రి నగర్ ESSAR పెట్రోల్ బంక్ ఎదురుగా 24 గం॥ నీటి సౌకర్యం & కారు పార్కింగ్‌తో డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. Cell 9494430661.

JOBS

Ajax- FIORI Self Loaders, Operators Required. Call Future Builders, Kompally. 9666705042, 9701092332.

Wanted DRA/ NON DRA Collection Exe for Credit Card Telecallers & Team Leaders for Doing Collections. Two Wheeler Must. ✆ 7702422444/ 9912989999.

Wanated staff Computer Science, Political Science, English, Computer Operater, Interview on 28/08/17 10 AM, Cont. 9640440406, 9908802234.

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

ICL (International) Courier Office(Mbnr) లో Courier Booking & Delivary చేయుటకు ఇద్దరు పురుషులు మరియు Clerk Post కొరకు Computer అనుభవం కలవారు ఒక పురుషుడు కావలెను. Cell 8686053444.

Wanted Marketing Manager New District wise. Contact immediately Sysford Healthcare. Kukatpally Hyd. ✆ 9704545445.

Medical Job Fair Wanted BHMS Doctors Requirement of BHMS Doctors for Corporate Homeopathy Clinic earn upto 5-10 Lakhs per Annum. ✆ 9052542325.

భవాని బ్యూటి సెంటర్ నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ వెంటనే కావలెను, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును, ఆకర్షణీయమైన జీతం సంప్ర: న్యూటౌన్ మ.నగర్ Cell: 9440256035.

MM హాస్పిటల్ న్యూటౌన్ మహబూబ్‌నగర్ నందు పనిచేయుటకు సిస్టర్స్, ఆయాలు కావలెను, సంప్ర: 9440348846, 9959665590.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

కనకదుర్గ చిట్ ఫండ్స్, తెలంగాణా చౌరస్తా, మహబూబ్‌నగర్ నందు పనిచేయుటకు చిట్‌ఫండ్స్ రంగంలో అనుభవం గల వారు కావలెను. సంప్ర:7995571839.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

MBNR నందు ఆటోమోటిక్ కారు వాష్ నందు అనుభవం గల వర్కర్స్ అర్జెంట్‌గా కావలెను. 8639912267, 9440895433

కావలెను. ఈ కింది ఉద్యోగాలకు అర్హత కలిగిన వారు conare@rediffmail.com Apply చేయగలరు. M.Com/B.Com, Tally-ERP 9 తెలిసి Accounting లో అనుభవం కలిగిన వారు PG/Degree మరియు B.Ed కలిగి English లో Report చేయగలిగే సామర్థ్యం కలిగిన వారు మరియు నాణ్యమైన విద్య కోసం పనిచేయుట. 10వ ఆపై చదువు కలిగి అనుభవం కలిగిన Driver\Office Assistant కావలెను.

కర్ణాటక కొప్పళ జిల్లాలో కుష్టగి పట్టణం దగ్గరలోగల కోళ్ళఫారంలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ మరియు ఫారం మేనేజర్స్ కావలెను. ✆ 78299 28044.

ఆఫీస్ బాయ్ వెంటనే కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: నలంద ఆటోస్టాండ్ దగ్గర, మహబూబ్‌నగర్. Cont. 9949765396, 9700783283

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్లు కావలెను. Ph: 040-66629542, 9948094902

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

యం.నగర్ టౌన్ లాడ్జిలో పనిచేయుటకు రూమ్ బాయ్స్, వాచ్‌మెన్స్ కావలెను. జీతం, భోజనం వసతి కలదు. స్థానికులకు ప్రాధాన్యత. ఆధార్ కార్డుతో సంప్ర: 9849105047.

శ్రీరామ మోటార్స్ కల్వకుర్తి నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Salary- ఇన్సెంటివ్ TA+DA. Qua: 10th ఆ పై. 9705022949, 9010612341

కల్వకుర్తి దుర్గభవాని రెస్టారెంట్ & బార్ నందు పనిచేయుటకు క్యాప్టెన్, వైటర్స్ కావలెను. ఆకర్షనీయమైన జీతం, రూమ్, భోజన సౌకర్యం కలదు. Cont. 9440040595, 9985533499.

V.Trans(Mbnr) Office లో Tata Ace & Ashok Leyland Dosh Trally లు నడుపుటకు ఇద్దరు Driver లు కావలెను. Cell 9396310062.

తెలుగు లేడీ టెలికాలర్స్ కావలెను. మా లేడీస్ హాస్టల్‌లో ఉంటూ Job చేయుటకు కావలెను. జీతం: 8000/- నుండి 15,000/- వరకు. Ph: 9154326219.

MBNR నందు శ్రీ మల్లికార్జున్ గార్మెంట్స్ నందు పనిచేయుటకు అనుభవం గల స్త్రీలు కావలెను. 9494828228, 7799779948

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు తెలంగాణా చౌరస్తాలో MBNR నందు నడపబడుతున్న జనరిక్ మెడికల్ స్టోర్స్ నందు పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం గల ఫార్మాసిస్ట్ కావలెను. ఆసక్తి గల వారు తేదీ 31-08-2017 లోపు రెడ్‌క్రాస్ కార్యాలయం నందు బయోడేటాతో సహా అనుభవం & అర్హత గల సర్టిఫికెట్లు జిరాక్స్ ప్రతులను జతపరిచి దరఖాస్తు చేసుకోగలరు. ఫోన్ 08542-223225, 9866565799.

కొత్తకోట 7 హిల్స్ హోండా బైక్ షోరూం నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటీవ్‌లు, మెకానిక్‌లు, వాషింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. 9949158126, 9848919676.

Wanted Receptionist with computer Knowledge, office boy @ Newtown, MBNR. ✆ 8106146509.

MARKETING / SALES

Wanted Marketing Executives for a Reputed Photo, Album Priniting Digital Press, Two Wheeler Must. Nagarkurnool, Wanaparthy Candidates Prefferable 8977077736/ 9100235553.

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ప్రభుత్వ కాంట్రాక్టర్ వద్ద మండలాల వారిగా పనిచేయుటకు M/F మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9100639214/ 9133511799

HEALTH CARE

ENT

శ్రీదేవిచంద్ర ENT హాస్పిటల్ ఈ వర్షకాలంలో తుమ్ములు, తలనొప్పి,దగ్గు,దమ్ము, అలర్జీతో ఊపిరాడక నిద్రలేక సతమతమవుతున్నారా! మీకు చెవి, ముక్కు మరియు గొంతులో ఎటువంటి సమస్యలకైన నేరుగా సంప్రదించండి. డా॥ చంద్రశేఖర్ ENT స్పెషలిస్ట్, సంస్కృతి బట్టలషాపు వెనుక న్యూటౌన్, మ.నగర్ Cont: 9848421036 (మా వద్ద చెవి వినికిడికి పరీక్షలు చేసి వినికిడి యంత్రములు అమర్చబడును)

SKIN

డా॥ ఎస్.కొండారెడ్డి, M.D. D.D. చర్మవ్యాధుల నిపుణులు, ప్రొఫెసర్ (Retd) క్లినిక్: అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను, ఎన్.ఆర్.పేట, కర్నూలు. చర్మవ్యాధులు, HIV/ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు ప్రత్యేకముగా చూడబడును. 08518 - 228666, 89787 66142.

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంపెక్ట్ ఎదురుగా ✆ 9676804819.

FACULTY / TEACHERS

Wanted Teachers III to V E/M. English and EVS. VIII to X T/M Physics and Maths Dayananda Vidyamandir High School, Brahmanawadi, MBNR. 9441301865.

Wanted Lady Teachers to teach Nur-7th E/M All subjects. & experienced Clerk, 1 Mother teacher, Sri Harsha Vidyanikethan, Goud's Colony, I Town, Mbnr. 9700571428, 9154693938.

FASHION DESIGNING / MERCHANDISING

మహబూబ్‌నగర్ శ్రీనివాస కాలనీ నందు ఇంట్లో పనిచేయుటకు & అమ్మను చూసుకొనుటకు ఆడ పనిమనిషి/ఆయమ్మ కావలెను. భోజనం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 8886842020

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593

For More Classifieds See 15

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


బతుకమ్మ చీరలపై వీర్వోలకు ఆదేశాలు ఇస్తున్న రాజోలి తహశీల్దారు

1,85,387 మంది మహిళలకు
బతుకమ్మ చీరలు

న్యూస్‌టుడే, రాజోలి

'కులమతాలకు అతీతంగా.. 18 ఏళ్లు నిండిన మహిళలందరికీ సెప్టెంబరు 18వ తేదీ నుంచి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టండి. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ చౌక దుకాణాల ద్వారా చీరలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి'.. శుక్రవారం నిర్వహించిన అధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి చెప్పిన మాటలివి.

రంజాన్, క్రిస్మస్ పండుగలకు ప్రత్యేకంగా పేద మహిళల కోసం వస్త్రాలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. బతుకమ్మ పండుగ సందర్భంగా చీరల పంపిణీ చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క మహిళ బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దీనిపై ఇప్పటికే బతుకమ్మ చీరల పంపిణీకి అవసరమైన మహిళల జాబితా జిల్ల పౌరసరఫరాలశాఖ అధికారులు సిద్ధం చేశారు. ఈ జాబితాను ఆయా మండలాల రెవెన్యూ అధికారులకు పంపించారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు ఈ జాబితాలపై కసరత్తు చేస్తున్నారు. చౌకధరల దుకాణాల ద్వారా మహిళలను ఎంపిక చేస్తున్నారు. సెప్టెంబరు 28వ తేదీ నుంచి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతుండటంతో అంతకంటే ముందుగానే అంటే.. 18, 19, 20 తేదీల్లో లబ్ధిదారులైన మహిళలకు చీరలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా అధికారులు తెలిపారు.

జిల్లాలో బతుకమ్మ చీరలకు ఎంపికైన మహిళల జాబితా

మండలం	ఎంపికైన మహిళలు	వయసు నిర్ధరణ కాని వారు
అయిజ	26,995	24
అలంపూర్	9,759	41
ధరూర్	14,883	10
గద్వాల	31,877	20
గట్టు	17,299	14
ఇటిక్యాల	14,718	24
కేటీ దొడ్డి	11,489	14
మల్దకల్	17,663	15
వడ్డేపల్లి	10,289	12
మానవపాడు	9,845	02
ఉండవెల్లి	8774	37
రాజోలి	10,796	18
మొత్తం	**1,85,387**	**231**

● జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 195 గ్రామ పంచాయతీలు, 12 మండలాలు, రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటి పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం.. 1.44 లక్షల కుటుంబాలు ఉండగా.. 6.67 లక్షల జనాభా ఉంది. 1.40 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి. 10,168 అంత్యోదయ కార్డులు, 141 అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 3 లక్షల మహిళలు ఉన్నారు. వీరిలో 18 ఏళ్లు నిండినవారు 1.85 లక్షలు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. వీరందరికీ జిల్లాలోని 334 రేషన్ దుకాణాల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు. ఇందులో అత్యధికంగా గద్వాల మండలంలో 31,877 మంది, అత్యల్పంగా ఉండవెల్లిలో 8,774 మంది మహిళలు ఎంపికయ్యారు. ఒక రేషన్‌కార్డుపై 18 ఏళ్లు నిండినవారు ఎంతమంది ఉన్నా.. వారికి చీరలను పంపిణీ చేయనున్నారు. ఇందులో ఇంకా ఆధార్ కార్డులో వయసు సరిగా నమోదుకాని మహిళలు 231 మంది ఉన్నారు. వీరికి సంబంధించి ప్రస్తుతం రెవెన్యూ అధికారులు గ్రామాలవారీగా వివరాలను సేకరిస్తున్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలవారికి ఒక్కోటి రూ. 230 విలువ చేసే బతుకమ్మ చీరలను అందించనున్నారు. త్వరలో ఈ చీరలు జిల్లా పౌరసరఫరాల శాఖకు చేరనున్నాయి.

● **రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చాం :** బతుకమ్మ చీరల పంపిణీకి సంబంధించి 18 ఏళ్లు నిండిన అర్హులైన మహిళల జాబితా జిల్లాలో సిద్ధమైంది. ఈ మేరకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. చౌకధరల దుకాణాల ద్వారా వచ్చే నెల 18వ తేదీ నుంచి పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లుగా వార్తల ద్వారా తెలిసింది. దీనికి ఇంకా విధివిధానాలు తెలియాల్సి ఉంది. అర్హులైనవారందరికీ తప్పనిసరిగా బతుకమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకుంటాం.

- చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

దసరా కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలు


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ

గద్వాలపట్టణం, న్యూస్‌టుడే : దసరా పండుగ కానుకగా నిరుపేద మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ తెలిపారు. శనివారం సాయంత్రం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండి ఉండి, తెల్లరేషన్‌కార్డులో పేరు నమోదు ఉన్న మహిళలకు ఉచితంగా ఈ చీరలను పంపిణీ చేయాలన్నారు. సెప్టెంబర్ 15 వరకు అన్ని జిల్లాల గోదాములకు ఈ చీరలను పంపిణీ చేస్తామని అనుబంధ గ్రామాలకు 17వ తేది వరకు చేరేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. 18, 19, 20వ తేదిలలో చీరల పంపిణీ పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ మాట్లాడుతూ తమ జిల్లాలో 1,51,905 తెల్ల రేషన్ గల కుటుంబాలు ఉన్నాయని, అందులో 18 సంవత్సరాలు నండిన మహిళలు 1,85,328 మందిని గుర్తించడం జరిగిందన్నారు. ఈ చీరల పంపిణీ చౌకధర దుకాణాల ద్వారా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు దగ్గరుండి పంపిణీ చేపట్టాలన్నారు. సమావేశంలో డీఆర్వో వేణుగోపాల్, ఆర్డీవో స్వర్ణలత, డీఎస్వో చంద్రశేఖర్‌రెడ్డి, చేనేత జౌళిశాఖ ఏడి జహీరుద్దీన్ పాల్గొన్నారు.

చేప గట్టెక్కింది.. రైతుకే చేటొచ్చింది

(మొదటిపేజీ తరవాయి) దాదాపు 40 వేల ఎకరాల్లో సాగు దెబ్బతిన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమన్వయ లోపం : రెండు ప్రభుత్వ శాఖల మధ్య కాసింత సమన్వయలోపం వల్లే ఇలా జరిగింది. చెరువుల్లోని నీటినిల్వలను కాపాడాల్సిన చిన్ననీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులకు కానీ.. తమ పరిధిలోని చెరువుల్లో ఎంతమేర నీటిని ఉంచి, చేపలు పట్టుకోవాలన్న నిబంధనల గురించి మత్స్యశాఖ అధికారులకు గానీ పట్టింపు లేకపోవటం దారుణం. కనీసం మత్స్యశాఖ అధికారులైనా మత్స్యకార సొసైటీలను సమావేశపరిచి చెరువుల్లో ఉన్న మొత్తం నీటిని ఖాళీ చేయకుండా రైతులకు ఖరీఫ్ సాగుకు పనికివచ్చేలా చూడాలని అవగాహన కల్పించలేకపోయారు. ఫలితంగా.. నిండుగా ఉన్న చెరువుల్లోని నీరు మొత్తం ఖాళీ అయిపోయింది. నెట్టెంపాడు పథకం నుంచి సాగునీటి విడుదల కూడా ఇప్పట్లో ఉండే అవకాశం లేకపోవటం వల్ల రైతులకు అటు చెరువుల్లో ఉన్న నీరు ఖాళీ అయి, ఇటు నెట్టెంపాడు నీరు రాక ఈ ఏడాది ఖరీఫ్ పంటను వదులుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.


పార్చెర్ల చెరువు కింద బీడుగా ఉన్న భూమి

నోటిఫైడ్ చెరువులదీ ఇదే పరిస్థితి : జిల్లాలో మొత్తం 94 వరకు నోటిఫైడ్ చెరువులు ఉండగా.. గతేడాది చేపల సాగు కోసం దాదాపు 30 చెరువుల్లో 24 లక్షలమేర చేప పిల్లలను వదిలారు. వీటన్నింటికీ మత్స్యకార సొసైటీలు ఉన్నాయి. గతేడాది ఆగస్టు నెలలో చేపలను వదలగా.. ఈ ఏడాది జనవరి నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు మత్స్యకార సొసైటీలు చేపలను పట్టి వ్యాపారులకు అమ్మేసుకున్నాయి. దాదాపు మూడు వేల టన్నుల వరకు చేపల దిగుబడులు వచ్చాయి. వీటి ద్వారా మత్స్యకార సంఘాలకు మంచి ఆదాయమే సమకూరినా.. తమకే ఖరీఫ్ సాగు లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పునరావృతం కానివ్వం

ఈ ఏడాది ముందే మత్స్యశాఖ అధికారులు సొసైటీలతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించేలా చూస్తాం. నిబంధనల మేర చెరువుల్లో నీళ్లు ఉంచి మరీ చేపలు పట్టుకునేవిధంగా చూడాలని సూచన చేసి, దానిని అమలు చేస్తాం.

- రామకిశోర్, చిన్ననీటి పారుదలశాఖ డీఈ

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	82-00	79-00
రిటైల్	97-00	94-00
డ్రెస్డ్	136-00	136-00
స్కిన్‌లెస్	160-00	160-00

నేడు అన్ని కులాల వారికి ఉచిత రిజిస్ట్రేషన్...



వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాలకు చెందిన అవివాహితులైన యువతీ, యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరమవుతుంది. ఆసక్తి గల యువతీ, యువకులు వారి తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు సందేహాల నివృత్తికి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ చేసుకునే వధూవరులు ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావడం తప్పనిసరి.

చిరునామా : ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, డోర్ నం.1-6-72/6, టీఎన్జీవోస్ కార్యాలయం ఎదురుగా, తెలంగాణ చౌరస్తా, మహబూబ్‌నగర్. ఫోన్ నం. 8008551130

ఈనాడు పెళ్ళిపందిరి.నెట్

● వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డు సైజు ఫొటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరు వారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు లభ్యమవుతాయి.

ఆకట్టుకున్న గణనాథుల అలంకరణ

పూజల్లో పాల్గొన్న కలెక్టర్ ● పలు చోట్ల మట్టి వినాయకుల ప్రతిష్ఠ

గద్వాలపట్టణం, న్యూస్‌టుడే : వినాయకచవితి వేడుకల సందర్భంగా శుక్ర, శనివారాల్లో జిల్లావ్యాప్తంగా ప్రతిష్ఠించిన వినాయకులు పూజలందుకున్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ ప్రత్యేక పూజలు చేశారు. లింగంబావికాలనీ, అంబాభవానీ, కన్యకాపరమేశ్వరీ, తదితర ఆలయాల్లోనూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి భక్తులు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటారు. చిత్తారివీధిలో టీటీ యువజన సంఘం వారు సహజరంగులతో మట్టితో తయారుచేసిన భారీ వినాయకుడిని ప్రతిష్ఠించారు. పలు చోట్ల విఘ్నేశ్వరుడిని వివిధ అలంకరణలతో తీర్చిదిద్దారు.

అన్నయ్యా! నేను చదవలేకపోతున్నా

లేఖ రాసి వసతిగృహంలో విద్యార్థిని ఆత్మహత్య


అరుణ మృతదేహం

హైదరాబాద్, న్యూస్‌టుడే: 'అన్నయ్యా నేను చదవలేకపోతున్నా ... ఏది చదివినా రెండు మూడు రోజుల కంటే ఎక్కువగా గుర్తుండడం లేదు'' అని లేఖ రాసి కళాశాల వసతిగృహంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని విషాదాంతమిది. మాదాపూర్ ఠాణా ఎస్.ఐ. వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం రేవులపల్లి గ్రామానికి చెందిన రాజన్న కుమార్తె వై. అరుణ(18) గత ఏడాది ఇంటర్ పూర్తి చేసింది. మాదాపూర్ అయ్యప్పసొసైటీలోని నారాయణ కళాశాల వర్మ వన్ క్యాంపస్‌లో 'నీట్' పరీక్షల కోసం శిక్షణ తీసుకుంటోంది. శనివారం సాయంత్రం కళాశాలలో తరగతులు ముగిశాయి. తోటి విద్యార్థులు భోజనశాలలో అల్పాహారం తీసుకుంటుండగా అరుణ మాత్రం వసతిగృహంలోని తన గదికి వచ్చింది. కొద్ది సమయం తరువాత స్నేహితులు వెళ్లి చూడగా అప్పటికే చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. కళాశాల సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అరుణ తన సోదరుడికి రాసిన లేఖ గదిలో లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆమె సోదరుడు ప్రస్తుతం ఉస్మానియా వైద్యకళాశాలలో చదువుతున్నాడు. అతని మాదిరిగానే వైద్య కోర్సు చదవాలని కలలు కన్న ఆమె అంతలోనే తనువు చాలించింది. అరుణ తల్లిదండ్రులు రావాల్సి ఉందని, వారు వచ్చిన తరువాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.

గద్వాల

1న సామూహిక సెలవు

మల్దకల్, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పింఛను ప్రక్రియను పునరుద్ధరించాలని కోరుతూ మల్దకల్ తహశీల్దార్ సిబ్బంది శనివారం తహశీల్దార్ వీరభద్రప్పకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, తిరుమలేశ్, పద్మావతి, చిన్నయ్య, మదన్‌మోహన్, దవులన్న, వెంకటన్న వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

బడిలో చేర్పించాలి

గట్టు, న్యూస్‌టుడే : మండలంలోని అన్ని గ్రామాల్లో బడికి వచ్చే పిల్లలను బడి మాన్పించి ఇటీవల సీడ్‌పత్తి పనులకు వినియోగించుకుంటున్నారని, వెంటనే నిరోధించేందుకు తగుచర్యలు చేపట్టాలని ఎంవీఎఫ్ కన్వీనర్ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని పాఠశాలలో శనివారం గట్టు మండలంలో పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల సభ్యులు, ఎంవీఎఫ్ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

సమస్యల జోరు.. స్పందించాలి సారు

వాట్సాప్ నంబర్లు :
గద్వాల గ్రామీణం : 94404 19469
గద్వాల : 80085 73913, 80085 74903, 90522 11532,
ధరూర్ : 94402 10869
మల్దకల్ : 75690 80349
గట్టు, కేటీదొడ్డి : 99089 21028

ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయేందుకు చేపట్టిన 'ఈనాడు వాట్సాప్' కార్యక్రమానికి చక్కని స్పందన లభిస్తోంది. పాఠకులే పాత్రికేయులై తమ ప్రాంత సమస్యల వివరిస్తూ అందుకు అద్దం పట్టే చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపిస్తున్నారు. ఇలా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సమస్యల చిత్రాలను 'న్యూస్‌టుడే' అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవచూపింది. ఆ వివరాలు ఇవీ..
– న్యూస్‌టుడే, మల్దకల్

అసంపూర్తి భవనాన్ని పూర్తిచేయాలి

సమస్య : మా గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులు చేపట్టి మధ్యలోనే ఆపేశారు. స్వంత భవనం లేనందున చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. భవన నిర్మాణ పూర్తిచేయాలని మనవి.
– నర్సింహులు, మద్దలబండ.



సమాధానం : సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరి చేయించడానికి ప్రయత్నిస్తాను.
- తిమ్మప్ప, సర్పంచి మద్దలబండ..

నిరుపయోగంగా మారిన పర్యటక భవనం

సమస్య: పర్యటక కేంద్ర భవనాన్ని రూ.90లక్షల వ్యయంతో నిర్మాణం చేసి వదిలేశారు. దీన్ని వినియోగంలోకి తేవాలని కోరుతున్నాను.
– సంపత్, మల్దకల్.



సమాధానం. పర్యటక కేంద్రంకు సంబంధించిన అధికారులతో మాట్లాడి ఉపయోగంలోకి తేవడానికి ప్రయత్నిస్తాను.
- ఇన్‌ఛార్జి ఎంపీడీవో గోవిందురావు, మల్దకల్.

చెట్లకింద చదువులతో ఇబ్బందులు



సమస్య : బిజ్వారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 5తరగతులకు కేవలం మూడు గదులు ఉన్నాయి. 450మంది విద్యార్థులకు గదులు చాలడం లేదు. చెట్లకింద ఇబ్బందులతో చదువుతున్నాము. మా పాఠశాలకు అదనపు గదులు మంజూరీ చేసి మా ఇబ్బందులు తొలగించాలని మనవి.
– రమేష్, బిజ్వారం.

మురుగు గుంతను శుభ్రం చేయాలి

సమస్య : వేద పాఠశాల రోడ్డుపై గుంత పడి మురుగునీరు ముందుకు వెళ్ళడం లేదు. ఇబ్బందిగా మరి దుర్వాసన వస్తుంది. రాత్రి దోమల బెడద అధికమైంది. దీన్ని శుభ్రం చేయించాలని మనవి.
– రాముడు, మల్దకల్.



సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాను.
ఈవో, నర్సింహులు, మల్దకల్.

హరితహారంకు విద్యార్థుల ఊతం



చెట్ల మధ్య కలుపు మొక్కలు తీస్తున్న విద్యార్థులు

ధరూర్, న్యూస్‌టుడే : హరితహారంలో కేవలం చెట్లు నాటికి వదిలేస్తే లాభం లేదని వాటికి నీళ్లు పోయటంతో మొక్కల పొదళ్లలో కలుపుమొక్కలు తీసి వాటిని సంరక్షణ చేస్తే రెండు మూడేళ్లలోపే చెట్లు ఏపుగా ఎదిగే అవకాశం ఉంటుంది. ధరూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు అలాంటి పని చేస్తున్నారు. పాఠశాలలో దాదాపు 500 మొక్కలను పూర్తిగా సంరక్షణ చేయటం కోసం శుక్రవారం చెట్ల మధ్య కలుపు మొక్కలు తొలగించారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి

గట్టు, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్ట పనులన్నీ వెంటనే పూర్తి చేయాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎక్బాల్ పాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఐక్య వేదిక సభ్యులతో సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్ట పనుల్లో గట్టు ఎత్తి పోతల పథకం పనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరదొడ్డి వెంకట్రాములు, అతికుర్‌రహ్మాన్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా బోరు బావుల వివరాలు ఇవ్వండి

ధరూర్, న్యూస్‌టుడే : మండల పరిధిలోని గ్రామాల్లో వాడకం లేకుండా నిరుపయోగంగా ఉన్న బోరుబావుల వివరాలు పూర్తిగా సేకరించాలని ధరూరు తహశీల్దార్ సుబ్రమణ్యం గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. శనివారం మండల తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశం నిర్వహించారు. పంచాయితీ రాజ్ శాఖ ఉత్తర్వుల మేరకు ఈ వివరాలు సేకరించాలని సూచించారు

కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనానికి ఎంపిక

గద్వాలపట్టణం : స్థానిక కొట్టం మాణిక్యమ్మ జూనియర్ కళాశాలకు చెందిన ప్రవీన్‌కుమార్‌రెడ్డి ఇంటర్‌లో 984, ముఫీసిల్ 983 మార్కులు తెచ్చుకొని ప్రతిభ చాటడంతో కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి రఘునాథ్ విద్యార్థులను అభినందించారు.

ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులేమిన్న

పాలవాయి(మల్దకల్)న్యూస్‌టుడే : మదర్‌థెరిసా జన్మదినం సందర్భంగా పాలవాయిలోని ఒన్‌ఫర్ శనివారం ఒన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు రాముడు, ఉపసర్పంచి కరుణాకర్‌రెడ్డి, నేతలు తిమ్మారెడ్డి, సూర్యసేనారెడ్డి, భరత్‌కుమార్, మనిస్వామి, సంస్థ అధ్యక్షురాలు సులామితమ్మ, వ్యవస్థాపకులు ఈదెన్న, జయంతుడు పాల్గొన్నారు.

కేటిదొడ్డి : మదర్‌థెరిసా సేవలు మరువలేనివని పాతపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత అన్నారు. ప్రార్థించే పేదలకన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న ఆమె మాట ప్రపంచానికి ఒక దారి చూపిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఆంజనేయులు, సీఆర్‌పీ పాపన్న పాల్గొన్నారు.



మదర్‌థెరిసా జన్మదినం జరుపుకుంటున్న విద్యార్థులు ఉపాధ్యాయులు

పాముకాటుతో మహిళ మృతి

ధరూర్, న్యూస్‌టుడే : మండల పరిధిలోని సోంపురం గ్రామానికి చెందిన మహిళ పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రేణమ్మ(28) శుక్రవారం రాత్రి పాముకాటుకు గురికాగా, గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కొసం కర్నూలుకు తరలించగా, శనివారం చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై కేశవరావు తెలిపారు.

బ్రహ్మకుమారీల సేవలు అభినందనీయం

గద్వాలపట్టణం, న్యూస్‌టుడే : ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మకుమారీలు చేస్తున్న సేవలు అమూల్యమైనవని విశ్రాంత ఏసీపీ లోకేశ్వర్ అన్నారు. శుక్రవారం రాజయోగిని దాది ప్రకాశమని 10వ వర్ధంతి, విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని, మనసులోని ఆలోచనలు కూడ స్వచ్ఛంగా ఉన్నప్పుడు ప్రశాంగా జీవించవచ్చన్నారు. ఎస్పీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా.విజయ్‌కుమార్, గద్వాల బ్రహ్మకుమారి ప్రతినిధి మంజుల, డా.నవ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశ్రాంత ఏసీపీ లోకేశ్వర్, చిత్రంలో ఎస్పీ

కార్మికుల సమస్యలపై పోరాడే నేతలనే గెలిపించాలి

మల్దకల్, న్యూస్‌టుడే : విద్యుత్తు కార్మికుల సమస్యల సాధనకు పోరాడే యూనియన్ నేతలనే గెలిపించాలని తెలంగాణ విద్యుత్తు ఉద్యోగుల 1104 సంఘం డివిజన్ అధ్యక్షుడు నర్సింహా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యుత్తు ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. చాలా ఏళ్లుగా ఒప్పంద కార్మికులుగా మన శాఖలో పనిచేస్తున్నారని వారి ఉద్యోగాల క్రమ బద్ధీకరణకు పోరాటం సాగించి ముందుకు వెళ్తున్నామని ఇలాంటి వారికే మీ అమూల్యమైన ఓటు వేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 8వ తేదీన పెద్దఎత్తున యూనియన్ ఎన్నికలు జరుగుతున్నాయని అందులో అన్ని వర్గాల వారు పాల్గొని మన యూనియన్ నేతలనే గెలిపించి బలం చేకూర్చాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వర్కింగ్ అధ్యక్షుడు ఉదయ కిరణ్, నేతలు మురళి, హంపయ్య, మ్యాజిక్ శంకర్, మద్దిలేటి, రాముడు, నాగేశ్, యూనియన్ నేతలు ప్రసంగించారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహా

అభివృద్ధి పనులకు సహకారం అవసరం



మాట్లాడుతున్న ఎంపీపీ సునీతమ్మ

గట్టు, న్యూస్‌టుడే : మండలంలో ప్రభుత్వ పథకాల ద్వారా అమలయ్యే అభివృద్ధి పనులకు అందరి సహకారం అవసరమని ఎంపీపీ సునీతమ్మ పేర్కొన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఆమె అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.

● మండలానికి పంట నష్టపరిహారం డబ్బులు విడుదలయినా.. సుమారు 30శాతం మంది రైతులు తమ బ్యాంకు ఖాతాలు సమర్పించనందున నిధులు వెనక్కు పంపిస్తున్నట్లు వ్యవసాయ అధికారి భాస్కర్‌రెడ్డి వివరించారు.

మండల సమావేశంలో ఎంపీపీ సునీత

● మండలంలో సీడ్ పత్తి సాగుతో ఇటీవల బడికి వెళ్తున్న విద్యార్థులు సుమారు 40 శాతం పాఠశాలలకు రావటం లేదు. ఈ క్రమంలో ప్రజా ప్రతినిధులు సహకరిస్తు పిల్లల తల్లితండ్రులకు విషయంపై అవగాహన కల్పించి బడిబాట పట్టించేందుకు సహకరించాలని ఎంఈవో కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు.

● గట్టు మండల ప్రజలకు 108 వాహనం సమకూర్చేలా సభ్యులు ప్రయత్నించాలని సీహెచ్ఓ హుసేని సూచించారు.

● బల్గేర గ్రామంలో గతేడాది నిర్మించుకున్న మరుగుదొడ్లకు ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని, ఇక కొత్త నిర్మాణాలకు లబ్ధిదారులు ఎలా ముందుకు వస్తారని ఎంపీటీసీ పుల్లారెడ్డి గతేడాది అందించిన పేస్లిప్పులను సభలో ప్రదర్శించారు.

సమస్యలకు పరిష్కారం... సభ్యులు ప్రస్తావించిన అంశాలను పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని తహసీల్దార్ సుందర్‌రాజుతో పాటు, మిగతా శాఖల అధికారులు హామీఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్యామల, ఎంపీడీవో నర్సింహులు నాయుడు, ఈవోఆర్డీ రాంమ్మోహన్‌రావ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచిలు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

గద్వాల టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446143;	రైల్వే ఎంక్వయిరీ నెం: 272777	గ్యాస్ ఏజెన్సీ : 272220	ఎమ్మార్వో ఆఫీస్ : 272247	పోలీస్ స్టేషన్ : 272333	మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091
విద్యుత్ ఎంక్వయిరీ : 272246	ప్రభుత్వాసుపత్రి : 272111	అంబులెన్స్ నెం: 108, 272111	ఆర్టీసీ ఎంక్వయిరీ : 272888	పోలీస్ కంట్రోల్ రూం: 100	ఫైర్ స్టేషన్ : 101

అగ్రికల్చరల్ ఆఫీస్ : 274649

గద్వాల

లంబాడి యువసేన జిల్లా కమిటీ ఎన్నిక

గద్వాలపట్టణం, న్యూస్‌టుడే : లంబాడి యువసేన జిల్లా కార్యవర్గంను రాష్ట్ర అధ్యక్షుడు రాములునాయక్, గణేష్‌నాయక్ ఆధ్వర్యంలో స్థానిక సేన కార్యాలయంలో శనివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా వెంకటేష్ నాయక్, ఇతర సభ్యులుగా కృష్ణానాయక్, నరేంద్రనాయక్, నర్సింహానాయక్, హీర్మన్‌నాయక్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిషోర్ నాయక్, శ్రీనునాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.


ర్యాలంపాడులో వినాయకుడికి పూజలు చేస్తున్న దృశ్యం


మల్దకల్: మల్లెందొడ్డిలోని నెమలి వాహనంపై గణనాథుడు


గట్టు బస్టాండు వినాయక మండపంలో జడ్పీటీసీ శ్యామల పూజలు

వాడవాడలా గణపయ్య.. పూజలు ఘనమయ్యా

ధరూరు, న్యూస్‌టుడే : వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను యువత మండపాల్లో ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోనే మొత్తం 25 వరకు వినాయక విగ్రహాలు కొలువు దీరాయి.

మల్దకల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం వినాయకచవితి సందర్భంగా మండపాల్లో గణనాథులు కొలువుతీరాయి. మల్దకల్‌లోని మార్కండేయ ఆలయంలో జాతీయ జెండా త్రివర్ణ పతాకం రంగులతో వినాయకుడు, నీలిపల్లెలో ఐకమత్యంలో ఒకే విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీపీ సవారమ్మ, వైస్ ఎంపీపీ రాజారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ అలీ పూజలు నిర్వహించారు.

గట్టు : పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అనంతరం పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రతిష్ఠాపన చేశారు. ఈ పూజల్లో జడ్పీటీసీ శ్యామల పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

గద్వాలపట్టణం: వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా శుక్ర, శనివారాల్లో జిల్లా కేంద్రంలోని వాడవాడల ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద భక్తులు పూజలు చేశారు. పురపాలిక ఛైర్‌పర్సన్ కృష్ణవేణి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పద్మావతి, కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బీఎస్ కేశవ్, తదితర ప్రముఖులు పలుచోట్ల ప్రత్యేక పూజలు జరిపారు. పలు వార్డుల్లోనూ ఆయా మండపాల వద్ద కౌన్సిలర్ల ఆధ్వర్యంలోనూ వినాయకులను ప్రతిష్ఠించి పూజలు చేశారు. అలాగే మండలంలోని బీరెల్లి, అనంతపురం, పూడూరు, జమ్మిచేడు, తదితర గ్రామాల్లోనూ యువకులు వినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.




గట్టు: ఆరగిద్దలో గణనాథునికి చిన్నారుల పూజలు.. మల్దకల్‌లో త్రివర్ణ రంగుల్లో కొలువుతీరిన బొజ్జగణపయ్య.. షేరెల్లివీధిలో తెరాస నేత కృష్ణమోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు




హౌసింగ్‌బోర్డుకాలనీలో పూజల్లో పాల్గొన్న పుర ఛైర్‌పర్సన్ కృష్ణవేణి.. ఫుట్‌బాల్ అసోసియేషన్ వారి వినాయక మండపం వద్ద మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పద్మావతి.. బీరెల్లిలో వినాయక మండపం వద్ద కోలాటం ఆడుతున్న అమ్మాయిలు

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సురేష్

గాంధీచౌక్(గద్వాల), న్యూస్‌టుడే : గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ సురేష్ అన్నారు. శనివారం స్థానిక మున్నూరుకాపు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 1070 గణనాథుల మండపాలను ఏర్పాటు చేసుకున్నారన్నారు. నిమజ్జనం రోజును ఏడు రోజులకు కుదించుకునేలా అందరు సహకరించాలన్నారు. కృష్ణానది వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, భాజపా నేత రాజశేఖర్‌రెడ్డి, వీహెచ్‌పీ నేతలు విజయ్‌కుమార్, రమేష్‌బాబు, కౌన్సిలర్లు భీంసేన్‌రావు, చంద్రశేఖర్, ఉలిగేపల్లి వీరయ్య పాల్గొన్నారు.

అకాలవర్షంతో సంతలో తీవ్రనష్టం

మల్దకల్, న్యూస్‌టుడే : మల్దకల్‌లో శనివారం అకాల వర్షంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. అనుకోకుండా వచ్చిన వర్షానికి తడిసి దుస్తుల వ్యాపారులు, చిరుధాన్యాలు, కూరగాయలు వర్షపు నీటిలో కొట్టుకుని పోయాయి. కాగా ఎండు మిర్చి తడిసి పనికి రాకుండా మారిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. అరగంట వరకు కురిసిన వర్షం సంతను చిందర వందర చేసి వ్యాపారులకు తీవ్ర నష్టం కలిగించింది.


మల్దకల్ సంతలో వర్షానికి కొట్టుకుపోతున్న కూరగాయలు

పిల్లలను చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉంది

మద్దలబండ తండా(మల్దకల్), న్యూస్‌టుడే : మద్దలబండ తండాలో అక్షరాస్యత తక్కువగా ఉందని ఇక్కడ బాలకార్మికులు అధికంగా ఉన్నారని ఈ వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులే బాధ్యత వహించి పిల్లలను బడికి పంపాలని జపాన్ దేశం ఏసీఈ సంస్థ సమన్వయ కర్త యేసాక ఓకామొట్టొ అన్నారు. స్పీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జపాన్ బృందం మద్దలబండ, పెద్ద, చిన్న తండాలను సందర్శించి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అధ్యయనం చేశారు. గిరిజనులతో కలిసి ముందుగా ఆట, పాటలతో గడిపారు. గిరిజనుల ఆర్థిక స్థితిగతులను పరిశీలించారు. కార్యక్రమంలో స్పీడ్ స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు రవిప్రకాశ్, మేనేజర్ మధులత, మనోహర్, జీవన్, ఈదన్న, నాగేంద్ర, రాజేష్ పాల్గొన్నారు.


గిరిజనులతో జపాన్ దేశీయులు

కుచినేర్లలలో ఎంఆర్ టీకాలు

(కుచినేర్ల)కేటిదొడ్డి : ఒక టీకా రెండు వ్యాధులను రాకుండా అరికడుతుందని అందుకే 9నెలలనుంచి 15 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరు ఈ టీకా వేసుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ వరలక్ష్మి అన్నారు. శనివారం ఆమె కుచినేర్ల గ్రామంలో తట్టు, రుబెల్లా వాక్సినేషన్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం గ్రేసి, చందన, మహిబుల్లా పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ధరూర్, న్యూస్‌టుడే : ఖమ్మంపాడు గ్రామానికి చెందిన శోభారాణి (30) గత ప్రమాదవ శాత్తు నిప్పంటుకొని తీవ్రగాయాలై చికిత్స పొందుతూ కర్నూలు ఆస్పత్రిలో శనివారం మృతి చెందింది. బాధితురాలి వాగ్మూలం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై కేశవరావు తెలిపారు.

సీపీఎస్ రద్దుకు అలుపెరుగని పోరాటం

గద్వాలపట్టణం : సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 28న జిల్లాలోని ఉపాధ్యాయ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

గద్వాలపట్టణం : ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌళిక వసతులను కల్పించి బలోపేతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్రాములు అన్నారు. విలీనం పేరుతో బడుల మూసివేత తగదని, ఉపాధ్యాయుల రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలన్నారు. హరిబాబు, రాంమోహన్ పాల్గొన్నారు.

జూరాలకు తగ్గిన వరద ప్రవాహం

ధరూర్, న్యూస్‌టుడే : జూరాల జలాశయంకు వస్తున్న వరద నీటి ప్రవాహం మరింత తగ్గింది. శుక్రవారం నుంచి కేవలం 1445 క్యూసెక్కుల వరద నీరు మాత్రమే జలాశయంలోకి వచ్చి చేరుతోంది. జూరాల అధికారుల సమాచారం మేరకు జలాశయంలోకి 1445 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా జలాశయం నుంచి కుడి ఎడమ కాల్వల కింద ఆయకట్టు కోసం 2152 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయంలో నీటి నిల్వ సైతం 5.93 టీఎంసీలకు తగ్గిపోయింది. అటు ఆల్మట్టికి 6871 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి కేవలం 1003 క్యూసెక్కుల నీటిని మాత్రం దిగువకు వదులుతున్నారు. నారాయణ్‌పూర్ జలాశయంలోకి 1145 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. కాల్వలకు 3941 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. పై రెండు ప్రాజెక్టుల్లో నీటి నిల్వ గరిష్ట స్థాయిలో ఉంది.

ఘనంగా బీపీ మండల్ జయంతి

గాంధీచౌక్ (గద్వాల), న్యూస్‌టుడే : భారతదేశంలో వెనుకబడిన కులాలవారికి వెలుగుదివ్వెగా నిలిచిన మహానుభావుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని బహుజన రాజ్యసమితి వ్యవస్థాపక అధ్యక్షులు వాల్మీకి అన్నారు. గురువారం స్థానిక టీఎన్‌జీవో కార్యాలయంలో పలువురు బహుజన మేధావులు, సంఘాలు పాల్గొని జయంతి వేడుకల్లో నివాళులర్పించి మాట్లాడారు. దేశాన్ని పాలిస్తున్న అగ్రవర్ణ పార్టీలు బహుజనులను అణిచివేయడానికి, ఆధిపత్యంతో వారిపై దాడి రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యతతో ఏకమై రాజ్యాధికారాన్ని చేపట్టాలని, రాజకీయ రిజర్వేషన్లు చట్ట సభల్లో కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మధుసూధన్‌బాబు, వినోద్, కోళ్ల ఉస్సేన్, సాయిసవరన్, గణేష్, అచ్చన్నగౌడ్, అతికూర్ రహెమాన్, నర్సింగరావు, బీసీ టీచర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, శ్రీధర్, కృష్ణ, మహేష్, జి.వెంకటేష్, ఎంఈవో స్వామి పాల్గొన్నారు.



జయంతిలో పాల్గొన్న బహుజన రాజ్యసమితి నాయకులు

నిజాయితీతో బ్యాగు అప్పగింత

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : తమకు దొరికిన బ్యాగును ఇద్దరు వ్యక్తులు తిరిగి పోలీసులకు అప్పగించారు. సంఘటన వివరాలు రెండో పట్టణ సీఐ రాజు కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీకి చెందిన నాగలక్ష్మి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం కార్యాలయం నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఆటోలో నుంచి బ్యాగు కిందపడిపోగా ఆమె గమనించలేదు. అదే రోజు సాయంత్రం రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం తఖిబాబా అనే వ్యక్తి బ్యాగు దొరికిందని నాగలక్ష్మికి ఫోన్ చేసి బ్యాగు దొరికిందని, తీసుకు వెళ్లాలని కోరారు. రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పడంతో అక్కడికి వస్తే ఇస్తామని వారు తెలిపారు. అక్కడికి వెళ్లగా తఖీబాబా పోలీసుల సమక్షంలో బ్యాగు అందజేశారు. అందులోని రెండు తులాల బంగారు ఆభరణాలు, రూ.2 వేల నగదు, గుర్తింపు కార్డులు అన్నీ సరిగా ఉన్నట్లు నాగలక్ష్మి తెలిపారు. నిజాయితీతో బ్యాగు తీసుకువచ్చిన తఖీబాబా, హర్షద్‌లను పోలీసులు అభినందించారు.

ఇంటింటికీ తెదేపాను తీసుకెళ్లాలి

పాలమూరు ఉమ్మడి జిల్లా తెదేపా అధ్యక్షుడు బక్కని



సమావేశంలో మాట్లాడుతున్న బక్కని నర్సింహులు

కల్వకుర్తి, న్యూస్‌టుడే : ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో అన్ని వర్గాల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి బాటలు వేసిన తెదేపాను ఇంటింటికీ తీసుకెళ్లి పూర్వవైభవం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఉమ్మడి జిల్లా తెదేపా అధ్యక్షుడు బక్కని నర్సింహులు పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో రహదారులు, భవనాల శాఖ విశ్రాంతి భవనంలో తెదేపా మండల కార్యకర్తల సమావేశాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు బ్రహ్మం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బక్కని నర్సింహులు మాట్లాడుతూ తెదేపా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలన్నారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ తెదేపా ప్రత్యక్షం కావాలని, అప్పుడే ప్రజలు పార్టీని ఆదరించి అండగా నిలస్తారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా, పెద్ద అన్నగా నిలిచిన తెదేపాను ప్రజలు ఎప్పటికీ మరవలేరని తెలిపారు. నిజాం కాలం నుంచి ఉన్న వెట్టిచాకిరీ విధానాన్ని పారదోలిన ఘనత ఒక్క తెదేపాకే దక్కుతుందన్నారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వెలుగు పథకం ప్రవేశపెట్టి 5 లక్షల మహిళా సంఘాలతో వారిని ప్రగతి వైపు అడుగులు వేయించారని వివరించారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పాలకులు వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాకు సరిపడా సాగునీటిని ఇచ్చిన తరవాతే మిగులు జలాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. జల దోపిడీ జరిగిందని ఉద్యమ సమయంలో అన్న వారే రాష్ట్రం ఏర్పాటయ్యాక పాలమూరును జల దోపిడీ చేయడం విడ్డూరమన్నారు. ప్రాజెక్టులను పూర్తి చేయడానికి పార్టీ ఉద్యమం చేపట్టి రైతులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో లేని సమయంలోనే ప్రజలకు అండగా నిలవాలని ఆయన పార్టీ శ్రేణులను పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెదేపా కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ బాలస్వామిగౌడు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మోపతయ్య, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు యాదయ్య, వెంకటయ్య, జంగయ్య, నాయకులు తిమ్మయ్య, అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, ఖాజా, రాంచంద్రయ్యగౌడు, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల సాధికారత సాధనకు ఉద్యమించాలి

కల్వకుర్తి, న్యూస్‌టుడే : దళితులు, అణగారిన వర్గాల సాధికారత సాధనకు కలిసి ఉద్యమించాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరశురాములు పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో కేవీపీఎస్ డవిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరశురాములు మాట్లాడుతూ పాలకుల అహంకారం కారణంగా నేటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కుల వివక్ష తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్షను దూరం చేస్తూ దళితుల, అణగారిన వర్గాల శ్రేయస్సుకు కేవీపీఎస్ పోరాడుతోందన్నారు. ఇదే లక్ష్యంతో హైదరాబాద్‌లో ఈ నెల 27, 28వ తేదీల్లో దళిత్ శోషణ్ ముక్తి మంచ్ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సును విజయవంతం చేయడానికి కేవీపీఎస్ అనుబంధ సంస్థల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ తాలూక ఉపాధ్యక్షుడు కేశవులు, కార్యదర్శి రామస్వామి, గిరిజన ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మహిపాల్‌నాయక్, నాయకులు బాలీశ్వర్, ఎను, జంగయ్య, ఆంజనేయులు, లక్ష్మణ్, ఏపీ మల్లయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే విజయం

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ శ్రీధర్

నవోదయ క్రీడలు ప్రారంభం



కవాతు నిర్వహిస్తున్న విద్యార్థులు

బిజినేపల్లి, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే విజయం సాధిస్తారని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ అన్నారు. శనివారం బిజినేపల్లి మండలం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో హైదరాబాద్ రీజియన్ స్థాయి నవోదయ విద్యాలయాల విద్యార్థుల తైక్వాండో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కలెక్టర్ శ్రీధర్ క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, పోటీతత్వంతోనే ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవచ్చన్నారు. తరగతి గది విజ్ఞానాన్ని ఇస్తే.. మైదానం శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం, ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి చదువుతోపాటు క్రీడలపై దృష్టిసారించి ఆటలపై సాధన చేయాలన్నారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలను బోధించడమే కాకుండా ఆటలవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతిరోజూ కొంత సమయం క్రీడాలు ఆడేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. విద్యార్థుల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. పోటీల్లో రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి, ఇతర రాష్ట్రాలకు చెందిన పెద్దాపూరం, బెంగళూరు గ్రామీణ, ధర్వాడ, యానాం, చిక్కబల్లాపూర్ తదితర నవోదయ విద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డీఏవో బైరెడ్డి సింగారెడ్డి, డీఎంహెచ్‌వో డా.సుధాకర్‌లాల్, ఎంపీపీ రాములు, సర్పంచి అంజనమ్మ, తహశీల్దార్ రవీంద్ర, ఎంపీడీవో హరనాథ్, వట్టెం నవోదయ విద్యాలయం ప్రధానాచార్యులు కె.వి.నాగరాజ్‌కుమార్, ఉప ప్రధానాచార్యలు అజీజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



తైక్వాండో పోటీలో తలపడుతున్న విద్యార్థినులు, తిలకిస్తున్న కలెక్టర్ శ్రీధర్ తదితరులు



ప్రదర్శనలో విద్యార్థుల ఎద్దు వేషధారణ..



గిరిజన విద్యార్థుల లంబాడీ నృత్య ప్రదర్శన

కొండ పోచమ్మకు రూ.12 లక్షలు.. పాలమూరుకు రూ.6 లక్షలేనా?

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ధ్వజం



ఉదండాపూర్‌లో రైతులతో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

బాదేపల్లి న్యూస్‌టుడే : ఉత్తర తెలంగాణకు ఒక న్యాయం.. దక్షిణ తెలంగాణకు ఒక న్యాయమా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో చేపట్టే మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల పరిదిలోని రైతులకు పరిహారంగా ఎకరానికి రూ.12 లక్షలు ఇచ్చి, అమాయకపు పాలమూరు జిల్లా ప్రజలకు రూ.6 లక్షలతో సరి పెడుతున్నారని ధ్వజమెత్తారు. శనివారం ఆయన జడ్చర్ల మండలం ఉదండాపూర్, వల్లూరు గ్రామాల్లో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల కింద భూములు కోల్పోతున్న రైతుల వద్దకు వెళ్లి వారి మనోభావాలను తెలుసుకున్నారు. గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో, అంతకు ముందు జడ్చర్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రిజర్వాయర్ కోసం ప్రభుత్వం సేకరించే భూములకు నామమాత్రపు నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలోని గజ్వేల్ పరిధిలో రైతులకు రూ.12 లక్షల పరిహారం ఏ జీవో ప్రకారం చెల్లించారో చెప్పాలని అన్నారు. వల్లూరు, ఉదండాపూర్ గ్రామాలకు 3 కిలోమీటర్ల దూరంలో వున్న పోలేపల్లి సెజ్‌లో ప్రభుత్వమే ఎకరాకు రూ.50 లక్షల చొప్పున పరిశ్రమలకు భూములను అమ్ముతూ రైతులకు ఇంత తక్కువ పరిహారం ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. తెరాస ప్రభుత్వం పోలీసుల, కార్యకర్తల అభివృద్ధి కోసం తాపత్రయపడుతోందని విమర్శించారు. తప్పుల మీద తప్పులు చేస్తున్నది తెరాస ప్రభుత్వమేనని, కానీ ప్రతిపక్షాల మీద ఏడుస్తున్నారని అన్నారు. ఉదండాపూర్ పరిధి రైతులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఈర్ల నర్సింహ, వెంకట్‌రాములు, అంజయ్యనాయక్, పల్లె నర్సింహ, కె.రామకృష్ణ, జి.నరేష్, బాలకిషన్, సురేష్, గోవర్ధన్, పరమేశ్‌గౌడ్, ఉదండాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పునరాకృతి.. ఓ కనికట్టు : భాజపా



మాట్లాడుతున్న ప్రభాకర్.. వేదికపై నామాజీ, పద్మజారెడ్డి, కొండయ్య

మక్తల్, న్యూస్‌టుడే : ప్రాజెక్టుల పునరాకృతితో అంచనాలు పెంచి రూ.కోట్లు దండుకునే కనికట్టు తప్ప ఆయకట్టు ఏమాత్రం పెరగలేదని భాజపా ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్ విమర్శించారు. శనివారం మక్తల్‌లో నిర్వహించిన ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల రీ డిజైనింగ్‌తో ఆంధ్రాలో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ఒక్క టీఎంసీ నీరు అయినా తగ్గించారా..? తెలంగాణ ప్రాజెక్టుల ఆయకట్టు పెంచారా..? అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాటల గారడి తప్ప హామీలన్ని విస్మరించారన్నారు. కోటి ఎకరాలకు సాగునీరు ఎండమావిగానే ఉందన్నారు. బోనం ఎత్తినా.. రాఖీ కట్టినా.. బతుకమ్మ ఆడినా ఆ కుటుంబంలో ముగ్గురే కనిపిస్తారన్నారు. అప్పుడప్పుడు నాలుగో కృష్ణుడిలా హరీశ్‌రావు కనబడతారన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారినామంటున్న ఎమ్మెల్యేలు చేసింది శూన్యమన్నారు. భాజపా సీనియర్ నేత నాగూరావు నామాజీ మాట్లాడుతూ.. 69 జీవో ప్రకారం బీమాలో అంతర్భాగమైన భూత్పూర్ నుంచి పేట, కొడంగల్ ఎత్తిపోతలు చేపట్టాలన్నారు. 1983 నుంచి భీమా కోసం ఉద్యమాలు చేస్తుంటే నేటికీ ఆయకట్టుకు నీరందలేదన్నారు. దీనికి కారణం ఈ ప్రాంత ఎమ్మెల్యే నిర్లక్ష్యమే అన్నారు. వచ్చే ఎన్నికల్లో కొండయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన సూచించారు. భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి మాట్లాడుతూ.. 2019 ఎన్నికల్లో విజయం కోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. భాజపా నేత కొండయ్య మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం పార్టీ మారానంటున్న ఎమ్మెల్యే నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల, వృత్తి కళాశాల, బీఎడ్ కళాశాలను సాధించలేదన్నారు. భాజపా మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు నింగిరెడ్డి, కర్నిస్వామి, సోమశేఖర్‌గౌడ్, కుర్వ హన్మంతు, భాస్కర్, చీరాల సత్యనారాయణ, నాగప్ప, రామలింగం, జయానంద్, జయరాంరెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

భారీ ర్యాలీ : మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భాజపా శ్రేణులు ఆ పార్టీ రాష్ట్ర నేతలు కొండయ్య ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

నల్గొండకు నీటి తరలింపు సరికాదు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా డిండి పేరిట నల్గొండ జిల్లాకు నీరు తరలించడం సరికాదని తెలంగాణ రాజకీయ ఐకాస నాయకులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో నీటి తరలింపు, నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయంపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకాస జిల్లా సహ ఛైర్మన్‌లు నర్సింహయ్య, సాయిబాబా, పట్టణ సహ ఛైర్మన్ పురుషోత్తం, నాయకులు నరేందర్‌రాజ్, నర్సింహులు, మల్లేశ్, సురేష్‌కుమార్, అజిత్‌కుమార్, శివకుమార్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించి జూరాల నుంచి కూడా నీటిని తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీటిని అందజేయాలని సూచించారు. ప్రాజెక్టుల కోసం భూ సేకరణ చేస్తున్న ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిహారం అందించడం లేదని అన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లేందుకు ఈ నెల 28న ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సీడబ్ల్యూసీ గోదాం హమాలీలు, కార్మికులకు పని చూపించాలి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న హమాలీ యూనియన్ నాయకులు, కార్మికులు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : సీడబ్ల్యూసీ గోదాం హమాలీలు, కార్మికులకు పని కల్పించాలని సెంట్రల్ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్ హమాలీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో సీడబ్ల్యూసీ గోదాంలలో పని కల్పించేలా చర్యలు చేపట్టాలంటూ హమాలీలు, కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పట్టణానికి 16 కి.మీటర్ల దూరంలో ఉన్న జడ్చర్ల ప్రైవేటు గోదాంకు, 7 కి.మీటర్ల దూరంలో ఉన్న గోదాంకు ఎఫ్‌సీఐ బాయిల్డు రైస్ బియ్యాన్ని, సివిల్ సప్లయ్ బియ్యాన్ని తరలిస్తున్నారని ఆరోపించారు. రైల్వే ట్రాక్‌కు అనుకొని ఉన్న సీడబ్ల్యూసీ గోదాములు ఖాళీగా ఉంచి దూరంగా ఉన్న ప్రైవేటు గోదాంలకు బియ్యం ఎందుకు తరలిస్తున్నారని ప్రశ్నించారు. కూలీల పొట్టకొట్టొద్దని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిని కలెక్టరేట్ ఏవో ప్రేమ్‌రాజ్‌కు అందజేశారు. సీడబ్ల్యూసీ గోదాం హమాలీ అధ్యక్షుడు ఎస్‌కే.జావిద్, వెంకటయ్య, వెంకట్రాములు, కె.కృష్ణయ్య, ఏ.దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥, మహబూబ్‌నగర్

1-6-144/5A, Court Road, Mahabubnagar. 509001,
PB.No. 140, Ph: 08542-242341, 242211, 241066, 241113

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఈక్రింద చూపబడిన ఖాతాదారులు తమ బంగారు వస్తువుల హామీపై అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండు నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంకు నిబంధనల ప్రకారము

తేది: 08.09.2017 శుక్రవారము ఉదయం 11.30 ని॥లకు

మహబూబ్‌నగర్ (HO) ఆవరణలో బంగారు ఆభరణముల బహిరంగ వేలము వేయబడును.

బంగారు ఆభరణములు వేలం వేయు వివరములు

క్ర.సం.	గోల్డ్ లోన్ నెం.	పేరు మరియు చిరునామా	ఆభరణాల వివరాలు
		అచ్చంపేట శాఖ	
1	2881	కేతావత్ ఘూన్యా, 1-18, ఎద్దుమిట్ట తండా, పెనిమిళ్ల, ఉప్పునుంతల	పుస్తెలతాడు 2 వరుసలు, నానుపతకం, కమ్మలు బుట్టలు, బటువు, టికా చెయిన్
2	2891	కాట్రావత్ జిజలి, శంకరయ్యగుట్ట తాండ, నడింపల్లి, అచ్చంపేట	పుస్తెలతాడు, నెక్లెస్, కమ్మలు బుట్టలు.
3	2893	గోరంట్ల లక్ష్మమ్మ w/o తిరుపతయ్య, 5-101, బోల్గాట్‌పల్లి, అచ్చంపేట	పుస్తెలతాడు, మ్యాటీలు
4	2913	ఎండి.రఫీ, s/o ఉస్మాన్, 16-223, జూబ్లీనగర్, అచ్చంపేట	నెక్లెస్, కమ్మలు
5	2938	కాట్రావత్ బాల్య s/o రెడ్యా, 3-51, దర్గాతాండ, రంగాపూర్, అచ్చంపేట	పుస్తెలతాడు, బటువు, కమ్మలు, బుట్టలు, ముక్కుపోగు
6	3010	ఎం.శంకర్ s/o రాంచందర్, చిట్లంకుంట, వంకేశ్వరం, అమ్రాబాద్	లాంగ్‌చెయిన్, నల్లపూసల బిళ్ల
7	3080	ఎం.శంకర్ s/o రాంచందర్, చిట్లంకుంట, వంకేశ్వరం, అమ్రాబాద్	పుస్తెలతాడు, నెక్లెస్, చెయిన్
8	3104	దేశావత్ రామ్‌లాల్ s/o లక్ష్మన్, 1-71, బి.కె.తిర్మలాపూర్, అమ్రాబాద్	నల్లలగొలుసు, నెక్లెస్, చెయిన్
9	3124	నేనావత్ సూర్యs/o షక్రు, 1-4/8, ఎద్దుమిట్ట తాండ, పెనిమిళ్ల ఉప్పునుంతల	పుస్తెలతాడు
10	3160	ఆదుల నారాయాణ S/O సాయిలు, 1-5, అంబట్‌పల్లి, లింగాల	లాంగ్ చెయిన్, రింగ్స్
11	3168	రాజగిరి నాగరత్నమ్మ w/o విశ్వనాథం, 2-56, వంకేశ్వరం, అమ్రాబాద్	కమ్మలు, బుట్టలు, పుస్తెలతాడు, రింగ్స్
12	3193	గడ్డం లక్ష్మయ్య s/o లింగయ్య, 13-138, గోకుల్‌నగర్ కాలనీ, అచ్చంపేట	పుస్తెలతాడు
13	3203	కేతావత్ వెంకటయ్య s/o రెడ్యా, ఎద్దుమిట్ట తాండ, పెనిమిళ్ల, ఉప్పునుంతల	పుస్తెలతాడు
14	3207	నుక్లాం వెంకటయ్య s/o లక్ష్మయ్య, 1-67, మర్రిపల్లి, ఉప్పునుంతల	నానుపతకం
15	3219	దాసరి రాజు s/o మల్లయ్య, 3-76, నడింపల్లి, అచ్చంపేట	పుస్తెలతాడు
16	3234	అల్మిలేటి మల్లేష్ s/o వీరయ్య, 3-77, వంకేశ్వరం, అమ్రాబాద్	పుస్తెలతాడు
17	3237	బొంకూరు శేఖర్ s/o బిచ్చయ్య, 3-13, పల్కపల్లి, అచ్చంపేట	పుస్తెలతాడు
18	3260	బద్దుల శంకర్ s/o మల్లయ్య, 7-75, నడింపల్లి, అచ్చంపేట	నానుపతకం, నల్లపూసల బిల్లలు, గెంటీలు, మాటీలు
19	3267	ఇ.కాశయ్య s/o బాలయ్య, సిద్దాపూర్, అచ్చంపేట	పుస్తెలతాడు, బటువు
20	3274	కంకటి మల్లయ్య s/o శంకరయ్య, 4-108, బొమ్మన్‌పల్లి, అచ్చంపేట	నల్లపూసల బిళ్లలు, బుట్టాలు, మాటీలు
21	3277	గుండెమోని సైదులు s/o లింగమయ్య, 13-54/a, గోకుల్‌నగర్, అచ్చంపేట	పుస్తెలతాడు, బటువు
22	3292	ఎండి.జహంగీర్ s/o హుస్సేన్, 17-144, జూబ్లీనగర్, అచ్చంపేట	నల్లలగొలుసు, నెక్లెస్, రింగ్స్, కమ్మలు
23	3293	ఏదుల లలిత w/o రాముడు, 1-8/b, ఉడిమిళ్ల, అచ్చంపేట	నానుపతకం
24	3297	చిగుల అంజమ్మ w/o గురువులు, plot no.-2, మదురానగర్, అచ్చంపేట	నల్లలగొలుసు
25	3309	సాయిని తిర్మలయ్య s/o వీరయ్య, 2-48/2, కొత్తపల్లి, కొండారెడ్డిపల్లి, బల్మూర్	పుస్తెలతాడు
26	3324	గంటాల దశరథం s/o రాములు, 2-88, లక్ష్మాపూర్ b.k. అమ్రాబాద్	పుస్తెలతాడు
27	3333	పుట్టా బాలయ్య s/o చిన్నయ్య, 12-156, తంగాపూర్ కాలనీ, అచ్చంపేట	పుస్తెలతాడు, పుస్తెలతాడు రెండు వరుసలు
28	3338	షీలం ఎల్లయ్య s/o బుచ్చయ్య, 5-112/2, బోల్గాట్‌పల్లి, అచ్చంపేట	పుస్తెలతాడు
29	3341	పచిపాల మల్లేష్ s/o లింగమయ్య, 4-89, బొమ్మన్‌పల్లి, అచ్చంపేట	బిళ్లలు, లాకెట్స్, బుట్టాలు, మాటీలు
30	3353	ఎన్.రాజు s/o వెంకట్‌నారాయణ, 1-79, బ్రాహ్మణపల్లి, ఐనోల్, అచ్చంపేట	పుస్తెలతాడు
31	3356	దామోజు మురళీక్రిష్ణ s/o సుధాకర్, 19-100, మారుతినగర్, అచ్చంపేట	లాంగ్‌చెయిన్, బ్యాంగిల్స్, దళపతి గొలుసు, చెయిన్, నెక్లెస్, బ్రాస్‌లెట్, చంపసారలు
32	3361	శంకబుడ్డి తిరుపతయ్య s/o వీరయ్య, 1-9, బొమ్మనపల్లి, అచ్చంపేట	పుస్తెలతాడు
33	3362	దాసరి శ్రీనయ్య s/o చంద్రయ్య, 5-34, నడింపల్లి, అచ్చంపేట	పుస్తెలతాడు, రింగ్స్
34	28	కాసాని నర్సింహారెడ్డి s/o మల్లారెడ్డి, 20/28, వెంకటేశ్వర కాలనీ, అచ్చంపేట	బ్యాంగిల్స్, కంకణాలు, కడియం, బ్రాస్‌లెట్, లాంగ్‌చెయిన్, నెక్లెస్
		బాదేపల్లి శాఖ	
1	1098	కె.లక్ష్మమ్మ	నాను పతకం-1
2	1122	ఎన్.జయమ్మ	నాను పతకం-1 , పుస్తె బిల్లలు-16 లాకెట్‌తో, బుట్టాలతో టాప్స్
3	1141	వి.రవీంద్ర చారి	గోపి చైన్-1
4	1094	పి.శ్రీనివాసులు	బంగారు గోపితాడు (4 వరుసలు)-2 బంగారు గాజు-1
5	1144	పరశురాం శర్మ	గాజులు-8
		బిజినేపల్లి శాఖ	
1	4788	బి.నిరంజన్‌రెడ్డి S/O బాల్‌రెడ్డి NO 3-60, గంగారం, బిజినేపల్లి- 509203	గోపితాడు-1, సాదా నెక్లెస్ -1, ఫ్యాన్సీ కమ్మలు -2
2	4873	మిద్దె యాదయ్య S/O ఎం.నారాయణ 1-34, ఖానాపూర్, బిజినేపల్లి 509203	మెడ చైన్ లాకెట్‌తో -2
3	4916	గుండ్లపల్లి హరీశ్వర్‌రెడ్డి S/O వెంకట్‌రెడ్డి 2-00, గంగారం, బిజినేపల్లి-509203	పెద్ద గొలుసు 3 వరుసలు -1, దళపతి గొలుసు-1, గోపితాడు -1, నాను రాళ్లపతకం -1
4	4949	ఆలేటి సుబ్బారెడ్డి S/O ఎ.నాగిరెడ్డి 6-36, వడ్డెమాన్, బిజినేపల్లి 509215	నాను-1, నాను లాకెట్‌తో-1
5	5013	కోడుపర్తి యెల్లయ్య S/O బక్కయ్య 2-01, కోడుపర్తి, బిజినేపల్లి 509406	గోపితాడు-1
6	5075	గుంత క్రిష్ణయ్య S/O జి.సూరయ్య 2-106, 8వ వార్డు గౌరారం, బిజినేపల్లి 509203	గోపితాడు 2 వరుసలు -1, ఫ్యాన్సి రింగ్ -1, సాదా రింగ్ -1
7	5097	గుడిబండ్ల శ్రీకాంత్‌రెడ్డి S/O జి.సాయిరెడ్డి 3-35, గంగారం, బిజినేపల్లి 509203	మెడచైన్ లాకెట్‌తో-1
8	5098	గుజ్జుల మైబోస్ S/O లక్ష్మయ్య 3-10, మామాయిపల్లి , బిజినేపల్లి 509203	గోపితాడు -1
9	5156	ఇలమోని విజయ్‌కుమార్ S/O బాలస్వామి 1-71, బిజినేపల్లి 509203.	లాకెట్-1, మెడచైన్-1
10	5236	సంద బాలరాజు S/O బాలస్వామి 1-40, గంగారం, బిజినేపల్లి 509203	నాను రాళ్లపతకంతో-1
11	5256	ఐలమోని ఈదయ్య S/O వెంకటయ్య 6-64, మంగనూర్, బిజినేపల్లి 509203	సనాను-1
12	5257	ఎస్.లక్ష్మి W/O ఆంజనేయులు 3-52/1, తల్పునూర్, గోపాల్‌పేట్ 500049	దళపతి గొలుసు-1
13	5336	మిద్దె పెద్ద చెన్నయ్య S/O పెంటయ్య 1-43, గొరిట, తిమ్మాజిపేట్ 509406	గోపితాడు-1
		దేవరకద్ర శాఖ	
1	30467	వడ్డె చెన్నమ్మ W/o తిమ్మప్ప H.No. 1-1, నాగారం (Vill), దేవరకద్ర (Mdl), మ.నగర్ (Dist), Ph : 7093106851	నాను-1
2	30547	బాలమ్మ W/o ఆంజనేయులు H.NO. 1-147, కుర్వగేరి దేవరకద్ర (Mdl), మ.నగర్ (Dist) Ph : 9963345305	నాను1
3	30643	మోలారి భగవంతు S/o దాసన్న H.NO. 4-23, గుడిబండ (Vill) దేవరకద్ర (Mdl), మ.నగర్ (Dist), Ph : 9603333473	నాను1, 2 మాటీలు
4	30741	ఆర్.తిరుపతమ్మ W/o రాజు, H.No. 3-66, వెంకటాయిపల్లి (Vill) దేవరకద్ర (Mdl), మ.నగర్ (Dist)	1. పుస్తెల తాడు
5	30749	చెంద్రాయవాళ్ల నాగిరెడ్డి S/o కిష్టారెడ్డి H.No. 1-23/1, పల్లమర్రి (Vill) సి.సి.కుంట (Mdl), మ.నగర్ (Dist), Ph : 9676215799	1. పుస్తెల తాడు
6	30774	టి.తిమ్మన్న S/o చెన్నప్ప, H.No. 1-09, పి.సి.కుంట (Vill) ధన్వాడ (Mdl), మ.నగర్ (Dist), Ph : 9010911821	1. పుస్తెల తాడు
7	30780	డి.వీరన్న గౌడ్ S/o నారాయణ గౌడ్ H.NO. 3-142, నెల్లికొండి (Vill) సి.సి.కుంట (Mdl), మ.నగర్ (Dist) Ph : 9959850870	1. నాను
		కొత్తకోట శాఖ	
1	25653	జె.శ్యాంకుమార్ S/o జె.బాబు R/o కొత్తకోట	1.ఒక వరుస చైన్ -2 2.కమ్మలు -2+2, 3.బుట్టాలు -3 4.రింగ్ -1, 5.బిల్లలు-24
2	25716	ఎస్.రాములమ్మ W/o ఎస్.దశరథ R/o కనిమెట్ట	1.నాను-1, 2.కమ్మలు-2
3	25817	ఎం.బాబు S/o బీసన్న R/o పామాపురం	1.నాను-1
4	25832	జి.చిట్టెమ్మ W/o బాబు R/o దంతనూర్	1.ఒక వరుస గోపి చైన్ -1 2.నాను+ గిలక 1
5	25833	నర్సింహులు S/o సవారయ్య R/o కానాయపల్లి	1.నాను-1
6	25835	సి.క్రిష్ణయ్య S/o సి.సాయన్న R/o కనిమెట్ట	1.నెక్లెస్ -1
7	25838	ఎ.సావిత్రి W/o ఎ.శ్రీనివాస్‌రెడ్డి R/o పాలెం	1.గోపి చైన్ -1 2.చైన్ -1
8	25847	ఎస్.బాల్‌నారాయణ S/o ఎస్.తిమ్మప్ప R/o కొత్తకోట	1.కంకణాలు-2, 2.రాళ్ల నెక్లెస్ -1 3.జడ బిళ్లలు-3, 4. చిన్న గాజు-1
9	25849	ఎస్.బాల్‌నారాయణ S/o ఎస్.తిమ్మప్ప R/o కొత్తకోట	1.గాజులు -2, 2.రాళ్ల నెక్లెస్-2 3.నెక్లెస్ -1, 4.కమ్మలు -10, 5.ఒక వరుస చైన్ -1, 6.మాటీలు-2 7.హ్యాంగింగ్స్ -2,
10	25850	ఎన్.యాదగిరి S/o నారాయణ R/o దంతనూర్	1.నాను-1
11	25852	వై.కురుమూర్తి S/o కిష్టన్న R/o కానాయపల్లి	1.ఒక వరుస గోపిచైన్ -1
12	25876	పి.వెంకట్రమణ S/o శ్రీనివాసులు R/o వెల్టూర్	1.నెకెస్ -1, 2.గాజులు -2
13	25881	ఎం.శ్రీను సాగర్ S/o ఎం.వెంకట్ రాములు R/o పాలెం	1.నాను-1, 2. మూడువరుసల సైకిల్ చైన్ -1
14	25896	పి.శశిందర్‌రెడ్డి S/o పి.వీరారెడ్డి R/o కనిమెట్ట	1.లాంగ్ చైన్ -1, 2.నాను+ పతకం-1, 3.గాజులు-4,
15	25915	వి.చంద్రమౌళి S/o వి.శాంతన్న R/o కనిమెట్ట	1.నాను-1
16	25924	ఎస్.రమేష్ S/o ఎస్.లక్ష్మయ్య R/o రాయమన్‌పాడ్	1.నాను-1
17	25927	వెంకటయ్య S/o బాలయ్య R/o కొత్తకోట	1.సాదా నెక్లెస్ -1, 2.కమ్మలు -2
18	25943	బి.శేఖర్ S/o బి.రామచంద్రయ్య R/o రాయన్‌పేట్	1.నాను-1
19	25944	జనార్దన్ S/o వెంకటయ్య R/o పామాపురం	1.ఒక వరుస పుస్తెల తాడు-1,
20	4	ఎన్.బీచుపల్లి S/o ఎన్.రాములు R/o అపరాల	1.గాజులు -4, 2.లాంగ్ చైన్ -1 3.కంకణాలు -2, 4.కెంపుల నెక్లెస్ -1, 5.తెల్లరాళ్ల నెక్లెస్-1 6.కమ్మలు+మాటీలు-2+2 7.ఒక వరుస చైన్ -1
		మక్తల్ శాఖ	
1	1207	లక్ష్మయ్య S/o కాకి కర్రెప్ప R/o గుడెబెల్లూర్	1) రింగ్
2	1267	కె.గోవింద్ s/o రంగప్ప R/O పంచలింగాల	1) నాను
3	18851	విష్ణువర్ధన్‌గౌడ్ s/o గోపన్నగౌడ్ r/o సత్యవార్	చెయిన్-I, రింగ్స్-2, I) నాను-I, టాప్స్-I జత
4	18859	వసంత్‌గౌడ్ s/o ఎల్లాగౌడ్ r/o కర్నె	నాను, రింగ్-2, టాప్స్-2
5	18891	విద్యాసాగర్ s/o పండప్ప r/o తిప్రాస్‌పల్లి	నాను-I, చెయిన్-2
6	18919	యు.గోవర్ధన్ s/o యు.బందెప్ప r/o ఖానాపూర్	నాను-I
7	18928	కె.యుగందర్ s/o సిద్దలింగప్ప r/o నేరెడిగం	నాను-I, ఉంగరం-I
8	18932	కావలి గోవింద్‌రాజ్ s/o కావలి రాహుల్ r/o మక్తల్	టాప్స్ మరియు కమ్మలు
9	18933	హబీబ్‌పాష s/o అబ్దుల్ హుసేన్ r/o చిట్యాల్	డైచెయిన్-I
10	18941	సుదర్శన్‌గౌడ్ s/o చందాగౌడ్ r/o ముడుమాల్	బ్లాక్‌బిట్స్ మాల-I
11	18945	బుక్కా రియాసత్ s/o అబ్దుల్ హుసేన్ r/o చిట్యాల్ నెక్లెస్-I	
12	18978	కె.సిద్దలింగప్ప s/o కె.శంకరప్ప r/o నేరెడిగం	ఉంగరాలు-2, చెయిన్-I
13	18989	ఎం.బాలరాజు s/o రంగప్ప r/o కర్ని	నాను-I, ఉంగరం-I
14	18993	గుర్రం శంకరప్ప s/o నరసప్ప r/o లింగంపల్లి	నాను-I, టాప్స్-2
15	19002	ఎం.రాజు s/o శేషురాంజి r/o మక్తల్	మూడు వరుసల చెయిన్-1
16	19007	హెచ్.అనంతమ్మ s/o హనుమంతు r/o కొల్లాపూర్	గుండ్లమాల-I
		వనపర్తి శాఖ	
1	14375	ఎన్.రాములు, s/o: బోజ్యా, పేదగూడెం, మహబూబ్‌నగర్	గోపిచెయిన్ 1
2	14602	డి.రామచందర్‌రావు, s/o: డి.హనుమంత్‌రావు, H.NO: 1-28/2, అప్పాయిపల్లి, వనపర్తి	లాంగ్‌చెయిన్ 1, టాప్స్-2, నెక్లెస్-I, టాప్స్-2, చెయిన్స్-2, వంకి ఉంగరం-I
3	14616	మంగదొడ్డి కొండమ్మ W/O: చంద్రయ్య, H.NO: 32-100/2, మెట్‌పల్లి, వనపర్తి	నాను-I
4	14635	జి.క్రిష్ణయ్య, s/o: జి.పెద్దబాలయ్య, H.NO:30-74, హరిజన్‌వాడ, వనపర్తి	1 పుస్తెల గోపితాడు
5	14672	జి.మునేశ్వరమ్మ, W/O: జి.రాములు, H.NO:41-22, బండార్‌నగర్, వనపర్తి	చింతాకు నాను-I, చెయిన్-I
6	14687	మొహమ్మద్ ఫరీదాబేగం, W/O: ఇస్మాయిల్ , H.NO:4-28, పోషమ్మగుడి, వనపర్తి	నెక్లెస్-I, కమ్మల జత-2
7	14691	పి.భూపతిరావు, s/o: నారాయణ్‌రావు, H.NO:6-109, పాన్‌గల్	నెక్లెస్-1
8	14697	బి.శ్రీనివాసులు, s/o: బి.చిన్న బాలయ్య,, H.NO:32-16, సంతబజార్, వార్డు-13, వనపర్తి	నెక్లెస్-1
9	14708	వార్ల నాగిరెడ్డి, s/o: వార్ల బాలస్వామిరెడ్డి H.NO:1-37, మల్లాయిపల్లి, చందాపూర్	చెయిన్-1
10	14713	డాక్యా రమావత్, S/o: దేవల, H.NO:3-78, తెల్లరాళ్లపల్లి తాండ, పాన్‌గల్	బొద్దు చెయిన్-1
		హెడ్ ఆఫీస్	
1	3622	రుక్సానా బేగం W\o సయ్యద్ జమీరుల్ హసన్, H.No 1-10-38, ఎస్.ఎస్.గుట్ట, మహబూబ్‌నగర్	1 సాదా నెక్లెస్ (రింగ్స్, చెయిన్ లేదు), 1 మ్యాటీలతో ఒక జత కమ్మలు
2	3629	కె.జైపాల్‌రెడ్డి, S\o కె.మల్లారెడ్డి, H.No 1-39, పెర్కివీడ్, కోయిల్‌కొండ, మహబూబ్‌నగర్	2 సాదా గాజులు
3	3634	కె.జగదీశ్వర్‌రెడ్డి S/o నారాయణరెడ్డి H.No 2-89 లక్ష్మీపల్లి, దేవరకద్ర, మహబూబ్‌నగర్	1 సాదా నెక్లెస్

షరతులు: 1. ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏకారణముచేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2. ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3. ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు. తదుపరి ఏవిధమైన ఆక్షేపణలు అంగీకరించబడవు. 4. నందు పాల్గొనదలచిన వారు PAN కాపీతో EMD క్రింద రూ.5000/– తేది: **08-09-2017** శుక్రవారము ఉ॥ 10.00 గం॥ల నుండి 11.30ని॥లలోపు చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5. మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6. కారణం లేకుండా వేలం రద్దుగాని వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7. వివరాలకు బ్యాంకు పనివేళలో సంప్రదించండి.

సం/– **ముఖ్యకార్యనిర్వహణ అధికారి**

సామాజిక సమస్యలపై సమరం



స్వచ్ఛందంగా స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకునే విధంగా నెహ్రూ యువక కేంద్రం యువతను ప్రోత్సహిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో యువజన క్లబ్బులను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజల అవసరాలు తీర్చగలిగే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మేలు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు కేంద్రం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

- న్యూస్‌టుడే, మరికల్

మరికల్ : పీహెచ్‌సీ ఎదుట మొక్కలు నాటుతున్న సంఘం సభ్యులు

- యువజన క్లబ్బుల అభివృద్ధికి శ్రీకారం
- వలంటీర్ల ఎంపికకు కసరత్తు
- ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత భాగస్వామ్యం

యువజన సంఘాలు చేయాల్సిన కార్యక్రమాలు..

- గ్రామాభివృద్ధిలో సంఘాలు భాగస్వామ్యం కావడం.
- యువతకు నైపుణ్యాలు ఆయా రంగాల్లో పెంచడం
- జాతీయ సమైక్యత భావాన్ని ప్రేరేపించేలా ప్రోత్సహించడం.
- మూఢ నమ్మకాలను పారదోలడం, మద్యపాన నిషేధం, రక్తదాన శిబిరాలు, మహిళల అభివృద్ధిపై పలు కార్యక్రమాలను నిర్వహించాలి.
- క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.
- స్వయం ఉపాధిపై అవగాహన కలిగేలా శిక్షణలు ఇవ్వడం.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రచారం చేయడం.



మక్తల్ : గుడిగండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్న సంఘం సభ్యులు, గ్రామస్థులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నెహ్రూ యువక కేంద్రంలో దాదాపు 1,500 యువజన సంఘాలు పనిచేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువజన సంఘాలు వారికి తోచిన విధంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

మూడు మండలాలకు ఒకరు..: 'యువజన క్లబ్బుల అభివృద్ధి కార్యక్రమం పేరిట ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు మండలాలకు ఒక వలంటిర్‌ను నియామకం చేయనున్నారు. నియామకం అయ్యే వలంటిర్ సమాజంపై అవగాహన ఉండి డిగ్రీ వరకు చదువుకుని ఉండాలి. సమాజ శ్రేయస్సు కోసం స్వచ్ఛందంగా పనిచేసే యువకులను మాత్రమే తీసుకుంటారు. ముందుగా వలంటిర్‌కు 15 రోజుల పాటు హైదరాబాద్‌లో శిక్షణ ఉంటుంది. వలంటిర్‌కు నెలకు వేతనం రూ.5 వేలు ఇవ్వనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. నియామకం అయి శిక్షణ తీసుకున్న వలంటిర్, నెహ్రూ యువక కేంద్రంలో నమోదు చేసుకుని గుర్తింపు పొందిన యువజన సంఘాల్లోని ఇద్దరేసి యువకులను తీసుకుని నియోజకవర్గం కేంద్రంగా యువజన సంఘాలు చేపట్టే సామాజిక కార్యక్రమాలు, రుగ్మతలు, మూఢనమ్మకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణను రూపొందిస్తున్నారు. యువకులకు శిక్షణ ఇచ్చే బాధ్యత వలంటీర్లదే. యువజన సంఘాలకు నెహ్రూ యువక కేంద్రానికి అనుసంధాన కర్తగా ఉంటూ సంఘాలు నిర్వహించే కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా సమన్వయకర్త వలంటీర్లకు చేరవేస్తుంటారు. బాగా పనిచేసే యువజన సంఘాలకు ఏడాదికి ఒక సారి తగిన గుర్తింపును ఇచ్చి క్రీడా సామగ్రిని అందజేయనున్నారు.

మహబూబ్‌నగర్‌లోని నెహ్రూ యువక కేంద్రం



నిష్ణాతులైన వారికి శిక్షణ..

సామాజిక సమస్యలు, శిక్షణ రంగంపై అవగాహన ఉండి అనుభవం ఉన్న నిష్ణాతులైన వారికి శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులుగా ఎంపిక చేసి యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, క్రీడల శాఖ తరపున మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాకు కొంత మందిని ఎంపిక చేసి ఇటీవల హైదరాబాద్‌లోని అపార్డ్‌లో శిక్షణ ఇచ్చారు. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సాంఘిక దురాచారాలను, మద్యపాన నిషేధం, జోగిని వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించేలా యువకులను ప్రోత్సహించడం చేస్తారు.



'యువకులు మంచి కార్యాలు తమ బలంతో సాధించాలి.. బలహీనతలతో కాదు'

- స్వామి వివేకానందుడు



'యువకులంతా మహత్కార్యాలు సాధించడానికే జన్మించామని విశ్వసించాలి'

- జాతిపిత మహాత్మా గాంధీ

చైతన్యం తీసుకొస్తాం..



యువజన సంఘాలను ప్రోత్సహించేందుకు సామాజిక సమస్యలపై అవగాహన ఉన్న కొంత మందిని తీసుకుని నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఇటీవల శిక్షణ ఇచ్చారు. అందులో నేను పాల్గొన్నాను. సామాజిక కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేసి గ్రామాల్లో సాంఘిక దురాచారాలు తొలగించడానికి చైతన్యవంతం చేసేందుకు శిక్షణ ఇవ్వనున్నాం.

- పి.బాల్‌లింగయ్య, శిక్షకుడు

త్వరలో వలంటీర్ల నియామకం..

గ్రామాల్లో ఉండే యువజన సంఘాలను బలోపేతం చేసి ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రజలకు తెలియజేసేలా యువజన సంఘాలు పనిచేసేందుకు నియోజకవర్గానికి ఒక వలంటిర్‌ను నియామకం చేస్తున్నాం. యువజన క్లబ్‌ల అభివృద్ధి పేరిట కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. గ్రామాల్లో ఉండే యువజన సంఘాల్లో ఇద్దరి చొప్పున నియోజకవర్గ కేంద్ర బిందువుగా యువకులకు సామాజిక కార్యక్రమాలపై వాలంటిర్ ద్వారా శిక్షణ ఇప్పిస్తాం. త్వరలో నియామకం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

- మనోరంజన్, నెహ్రూ యువక కేంద్రం సమన్వయకర్త , మహబూబ్‌నగర్

పొలిమేర దాటని.. లాభాలపాలు

ముడుగుల మల్లయ్య తండా పాఠశాల



సాధారణంగా పశువుల పెంపకాన్ని చాలా మంది ఉపాధి ఆశించి చేస్తుంటారు.. పెంపకందారులు ఒక్కోక్కసారి అధిక లాభాలకు ఆశపడి ఎక్కువగా పాలు పొందేందుకు ఆవులు, గేదెలకు సూది మందులు కూడా ఇస్తూ శారీరకంగా హింస్తుంటారు. వయసు మళ్లితే లాభం లేదంటూ కసాయి వాడికి అమ్మివేస్తారు. కాని ధన్వాడ మండలం రాంకిష్టాయపల్లి పంచాయతీ అనుబంధ గ్రామమైన ముడుగుల మల్లయ్య తండాలోని గిరిజనులు మాత్రం ఆవుల పెంపకంలో వాటికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు.

- న్యూస్‌టుడే, ధన్వాడ

- ఆవులను విక్రయించరు
- తండాలో నేటికీ కొనసాగిస్తున్న సంప్రదాయం
- పాల వస్తువులను అమ్మరు



ఆవులతో కూడిన తండా

ముడుగుల మల్లయ్య	తండా పేరు
30	గృహాల సంఖ్య
320	జనాభా సంఖ్య
511	పశువులు

తండా జనాభా 320 దాకా ఉంటే పెంచుతున్న పశువుల సంఖ్య 511 దాకా ఉంది. ఇవన్నీ ఆవులు, కోడెలు, దూడలే వీటి పెంపకంతో పాటు వ్యవసాయం జీవనాధారం. ఆవు పాలను బయటకు అమ్మరు. వీటితో మజ్జిగ, పెరుగు, నెయ్యి తయారు చేస్తారు. వీటిని కూడా అమ్మరు. ఇళ్లకు అతిథులు వస్తే గ్లాసుల నిండా పాలు ఇస్తారు. కడుపు నిండా మజ్జిగ పోస్తారు. గిన్నెలో అన్నంతో సమానంగా నెయ్యి పోసి భోజనం పెడుతారు. కాస్త ఊరికి తీసుకెళ్తామంటే మాత్రం ససేమిరా ఒప్పుకోరు. ఒకటి కాదు.. రెండు కాదు వారం రోజులు తండాలోనే ఉండి తాగి తినిపోండి కాని ఊరు దాటి మాత్రం తీసుకెళ్లొద్దంటారు. ఇది మాకు అపచారం అవుతుందంటారు. ఆవు పేడను కూడా అమ్మరు. దీనిని రోజూ నిల్వ చేసి పొలాలకు ఎరువుగా వాడుతారు. మిగిలితే వచ్చే పంటకు వాడేందుకు నిల్వ ఉంచుకుంటారు. అత్యవసరమని వ్యవసాయాధికారులు సలహా ఇస్తే తప్ప రసాయనిక ఎరువులు వాడరు. పొలాలు చాలా సారవంతంగా ఉంటాయి. పంటల దిగుబడి కూడా అధికంగానే ఉంటుంది. కోడెలను తప్ప ఆవులను అమ్మరు. వీటి వయస్సు మళ్లినా పెంపకంలో వివక్ష చూపరు. ఒక వేళ తనువు చాలిస్తే కుటుంబ మనిషే చనిపోయినట్లుగా భావించి సంప్రదాయబద్ధంగా ఖననం చేస్తారు.

తాతల నుంచి వస్తున్న ఆచారం..:



ఈ ఆచారం మా ముత్తాతల నుంచి వస్తోంది. ఆవును అమ్మితే గ్రామానికి నష్టం జరుగుతుందని ఆవును విక్రయించడం మానేశారు. . ఏళ్ల నుంచి ఆవుల పాలు, పెరుగు, నెయ్యిని తండా బయటకు దాటనివ్వకుండా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికీ ఇదే ఆచారాన్ని పాటిస్తున్నాం.

- మోహన్‌నాయక్. ముడుగుల మల్లయ్యతండా



రసాయనిక ఎరువుల కొనుగోలు భారం తప్పింది : 70 ఆవులను పోషిస్తున్నాను. వీటి ద్వారా ఉత్పత్తి అయ్యే కోడె దూడల విక్రయం ద్వారా ఏటా రూ. లక్ష దాకా సంపాదిస్తున్నా. అంతే కాకుండా ఆవు పేడను పొలాలకు వినియోగిస్తుండటంతో రసాయనికి ఎరువుల కొనుగోలు భారం తప్పింది. పంట దిగుబడి కూడా బాగుంటుంది. పాలు, పెరుగు, నెయ్యి ఇంట్లోని వారందరం క్రమం తప్పకుండా తింటుండటంతో ఆరోగ్యంగా ఉంటున్నాం. పెద్దలు ఆచరించిన విధానాన్ని కొనసాగిస్తున్నందున సంతోషంగా ఉంటున్నాం.

- బుద్యానాయక్, ముడుగుల మల్లయ్యతండా



సాగుచేసిన కందిపంట

రైతులు సంప్రదాయ పంటలను మూస పద్ధతిలోనే సాగు చేస్తూ ఏటా నష్టాలనే చవిచూస్తున్నారు. పెట్టిన పెట్టుబడులకు అనుగుణంగా దిగుబడులు రావడం లేదు. ఫలితంగా ఆరుగాలం కష్టపడినా అవే నష్టాలు..రైతన్నకు అవే కష్టాలు. ఈ తరుణంలో ప్రస్తుత వానా కాలంలో నర్వ మండలంలో కంది పంట సాగుకు అధికారులు ప్రయోగాత్మకంగా మొదలు పెట్టారు. మండలంలో పలు గ్రామాల్లో వంద ఎకరాల్లో కంది పంట సాగుకు శ్రీకారం చుట్టారు. రైతులకు నిత్యం వ్యవసాయాధికారులు ప్రోత్సాహాన్ని ఇస్తూ కొత్త పద్ధతులకు నాంది పలికారు. ఈ విధానంలో సాగు చేస్తే సాధారణ కంది కంటే ఎకరాకు రైతుకు అదనంగా 15 క్వింటాల దిగుబడి సాధిస్తారనే నమ్మకం కలిగించి సాగు చేయిస్తున్నారు.

- న్యూస్‌టుడే, నర్వ

సిరుల కంది.. ప్రోత్సాహానికి నాంది

- ప్రయోగాత్మకంగా వంద ఎకరాల్లో సాగు
- అధిక దిగుబడినిచ్చే వంగడాలతో శ్రీకారం

అన్ని గ్రామాల్లో నిర్వహించిన రైతు సదస్సుల ద్వారా రైతులను చైతన్యం చేశారు. ఏటా సాగు చేస్తున్న కంది పంటకు ప్రత్యామ్నాయంగా ప్రస్తుత ఏడాదిలో బీఎస్‌ఎంఆర్ 736 అనే విత్తన రకాన్ని వేయాలని లాభాల గురించి తెలియజేశారు. అర కొరగా బోరు నీటి సదుపాయం ఉన్నా కాలువలు లేదా, సాగునీటి వనరులు ఉన్న రైతులను ప్రోత్సహించారు. మండలంలోని ఉందేకోడ్, లంకాల, నాగిరెడ్డిపల్లి, యాంకి, జక్కనపల్లి, పెద్దకడ్మూర్, ఎల్లంపల్లి, కొత్తపల్లి, కల్వాల తదితర గ్రామాల్లో వినూత్న పద్ధతిలో కందిని సాగు చేసేలా రైతులను సమాయత్తం చేసి ప్రయోగానికి శ్రీకారం చుట్టారు.

యాజమాన్య పద్ధతి ఇలా.. : చౌదరపల్లి రైతు సాగు చేసిన బీఎస్‌ఎంఆర్ 736 అనే కంది విత్తనాన్ని కిలో రూ.100 ప్రకారం కొనుగోలు చేశారు. ఆపై కొనుగోలు చేసుకున్న విత్తనాన్ని నర్సరీ ప్యాకెట్లో ఎర్రమట్టి, పశువుల ఎరువు మిశ్రమంతో కలిపి రెండు విత్తనాలు విత్తాలి. ఆపై 35 రోజుల నుంచి 45 రోజుల తర్వాత అప్పటికే సిద్ధం చేసుకున్న పొలంలో వరుసకు వరుస ఆరు అడుగులు, మొక్కకు మొక్కకు మూడు అడుగుల దూరంలో అర ఫీటు భూమి లోపలికి నాటుకోవాలి. 30 రోజులకు కొమ్మ పై చివరి అంచులను కత్తిరించాలి. ఆపై పొలం పరిస్థితులను బట్టి యాజమాన్య పద్ధతులు పాటించాలి. ఈ విధానంలో కలుపు తక్కువగా వచ్చే అవకాశాలు ఉన్న క్రమంలో మొక్క 90వ రోజు రెండో దఫా పై కొమ్మలను కత్తిరింపులు చేపట్టాలి. పంట పూత దశకు చేరుతున్న క్రమంలో వర్షం కురవకపోతే ఒకటి, రెండు సార్లు నీటిని అందించే ఏర్పాట్లు చేసుకోవాలి. ఆపై కోతకు వచ్చే సమయానికి ఒక్కో చెట్టు విపరీతంగా విస్తరించి కనీసం 950 గ్రాముల నుంచి 1200 గ్రామాల దిగుబడి వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన ఎకరాకు 2200మొక్కలు నాటే అవకాశాలు ఉండటంతో కనీసం రైతుకు 20 క్వింటాల దిగుబడి సాధ్య పడుతుంది.



నర్సరీలో పెంచిన కంది మొక్కలు

సాధారణం కంటే ఎక్కువ..

సాధారణ కంది సాగుతో పోలిస్తే ఈ విధానంలో సాగు చేస్తే అదనంగా రైతుకు 16 క్వింటాలు దిగుబడి వస్తుంది. ఈ విధానంలో సాగు చేస్తే రైతుకు ఎకరాకు పెట్టుబడి రూ.10 వేలకు మించి రావు. దీన్ని దిగుబడులతో పోలిస్తే క్వింటాకు కనిష్ఠ ధర రూ.5 వేల ప్రకారం 20 క్వింటాలకు దాదాపుగా రూ.లక్ష వరకు ఆదాయం సమకూరుతుంది. ఉద్యానవన పంటలైన బత్తాయి, దానిమ్మ, మామిడి తోటల్లోనూ అంతర్‌పంటగా ఈకంది రకాన్ని సాగుచేసుకునే అవకాశాలు ఉండటంతో రైతులకు అధిక ఆదాయం సమకూరుతుంది.

అధికారుల చొరవ ..



కంది పంట సాగు చేస్తుంటే ఎకరాకు 3 క్వింటాల దిగుబడి రావడం లేదు. పెట్టుబడి రూ.10 వేలు అయితే ఆరునెలలు కష్టపడి ధాన్యం చేతి కొచ్చి అమ్ముకుంటే కనీసం రూ.15 వేలకు మించి రావడం లేదు. వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాల మేరకు ప్రస్తుత వానాకాలంలో కొత్త విధానంలో కంది పంటను సాగు చేశాం. కలుపు రానందున పెట్టుబడి తక్కువగా అవుతోంది.

- రమేష్, రైతు, ఉందేకోడ్

రైతుకు లాభదాయకం..



బీఎస్‌ఎంఆర్ 736 కంది రకం సీడ్ వల్ల కొత్త విధానంలో కంది పంట సాగు చేస్తున్నాం. అన్ని గ్రామాల్లో రైతులను చైతన్యం చేసి దాదాపు వంద ఎకరాలకు పైగా కొత్త రకం కందిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నాం. వీటిని సత్ఫలితాలు సాధించి వచ్చే ఏడాదిలో మండల మొత్తంగా ఇదే రకం సీడ్‌తో కొత్త విధానాలతో రైతుకు మంచి లాభాన్ని చేకూర్చే ఈరకం పంటను ప్రోత్సహిస్తాం.

- రాజేశ్, నర్వ ఏఈవో



తాము పడిన కష్టాలు.. ఇతరులు పడకూడదనే లక్ష్యంతో కొంత మంది ఉన్న ఊరిపై మమకారంతో వారు చదువుకున్న బడులకు ఆర్థికంగా చేయూత అందిస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు..స్థానికంగా సర్కారు బడుల్లో అసౌకర్యాల నడుమ చదివి అష్టకష్టాలు పడి ప్రస్తుతం ఉన్నత స్థానంలో నిలిచారు.. సొంతూరిని.. దేశాన్ని వదిలి ఇతర దేశాల్లో ఉంటూ మాతృదేశంపై మమకారం..పుట్టిన ఊరికి సహకారం అందించాలనే తపనతో ప్రవాస భారతీయులు ఆయా జిల్లాలోని గ్రామాల్లో విద్యాభివృద్ధికి చేయూత అందిస్తూస్తున్న వారిపై న్యూస్‌టుడే ప్రత్యేక కథనం..

చదివిన బడికి.. సహకారం

- ప్రవాస భారతీయుల ఔదార్యం
- పేద విద్యార్థులకు ఆలంబన



కష్టాలు పడకూడదని..

వనపర్తి : పుట్టిన ఊరును.. కన్నతల్లిని మరువద్దంటారు.. ఈ మాటను వంటబట్టించుకున్న వనపర్తికి చెందిన ప్రవాస భారతీయురాలు ఒకరు సొంత ఊరిలోని పాఠశాలకు ఏటా సాయం అందిస్తుంటారు. వనపర్తిలో పుట్టి పెరిగిన, స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకున్న మంజురెడ్డి తాను చదివిన పాఠశాలకు సాయం అందించారు. ఆమె ఇక్కడ చదువుకున్నప్పుడు పాఠశాలలో కనీస సౌకర్యాలు ఉండేవి కావు. అలాంటి పరిస్థితుల్లోనే బాగా చదువుకొని మంచి స్థానంలో నిలిచిన మంజురెడ్డి.. తాను చదివిన పాఠశాలకు రూ.1.50 లక్షలు ఖర్చు చేసి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుద్ధజలం ప్లాంటును అందించారు.

- ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ఆమెతో మాట్లాడగా .. పుట్టిన ఊరిని, చదివిన బడిని మరువరాదన్న ఉద్దేశంతోనే ఇలా ఏదో ఒక సాయం అందించాలన్న నిర్ణయం తీసుకున్నానన్నారు. బాలికల చదువు ఇంటికే కాదు..దేశానికే వెలుగన్నారు. మంజురెడ్డి అమెరికాలోని ఐవో డబ్ల్యూఏ స్టేట్ విశ్వవిద్యాలయంలో ఆచార్యురాలిగా పనిచేస్తున్నారు. ఆమె తండ్రి ముత్యాల రెడ్డి వనపర్తిలో న్యాయవాదిగా పనిచేశారు.



బాలికోన్నత పాఠశాలలో శుద్ధజలం ప్లాంటును ప్రారంభిస్తున్న దృశ్యం (పాత)



మంజురెడ్డి

విద్యాభివృద్ధికి కృషి



గడ్డంపల్లి వెంకట్‌రెడ్డి

నాగర్‌కర్నూలు : అమెరికాలో స్థిరపడినా .. ఉన్న ఊరిపై మమకారంతో ఎంతో కొంత సేవ చేయాలనే దృక్పథంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు మంతటి గ్రామానికి చెందిన గడ్డంపల్లి వెంకట్ రెడ్డి. 1993లో వెంకట్‌రెడ్డి అమెరికా వెళ్లారు. అక్కడికి వెళ్లినప్పట్టికి గ్రామానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం తగ్గలేదు. ఏదో రకంగా ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నారు. ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు మంతటి పాఠశాలలో చదివారు. 8 నుంచి పది వరకు నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివారు. తర్వాత హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసి అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. నిత్యం గ్రామస్థులతో సంబంధాలు కొనసాగిస్తూ విద్యార్థులకు చేయూతను ఇస్తున్నారు

అందజేసిన సాయం ఇలా..

గ్రామానికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేశారు. మంతటి ఉన్నత పాఠశాలకు బెంచీలు, స్థలం కోసం రూ.2.50 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రాథమి కోన్నత పాఠశాలలో డిజిటల్ తరగతుల నిర్వహణకు, స్థలం కొనుగోలుకు రూ. 6 లక్షలు ఇచ్చారు. డిజిటల్ తరగతి గదిని ఇటీవలనే డీఈవో ప్రారంభించారు. స్థలం కోసం చూస్తున్నారు. ఉన్నత పాఠశాలకు బోరు మోటారు, ట్యాంకును అందజేశారు. ప్రాథమిక పాఠశాలకు రూ.35 వేలు ఖర్చు చేసి తాగు నీటి ఏర్పాట్లు చేయించారు. గతంలో అక్కడ నిర్వహించిన రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. మంతటితో పాటు నాగర్‌కర్నూల్‌లో ఆయన చదివిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.1.40 లక్షలు పెట్టి బెంచీలు ఇప్పించారు. మంతటి గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు స్థలం కొనుగోలు చేసి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు గడ్డంపల్లి వెంకట్‌రెడ్డి తెలిపారు.

పేదలకు అండగా..



వేణిసోంపురం శేషిరెడ్డి

మల్దకల్ : గద్వాల జోగులాంబ జిల్లా అయిజ మండలం వేణిసోంపురం గ్రామానికి చెందిన శేషిరెడ్డి . .స్థానికంగా చదువుకొని రసాయన శాస్త్రవేత్తగా డాక్టరేట్ తీసుకున్నారు. రసాయన శాస్త్రవేత్తగా సేవలందించాలనే తపనతో 18 ఏళ్ల కిందట అమెరికాలోని చికాగో నగరంలో స్థిరపడ్డారు. ఇక్కడ తాను చదువుకున్న సమయంలో పేద విద్యార్థులు పడే కష్టాలను గమనించిన వారు అక్కడికి వెళ్లి ఆర్థికంగా బలపడిన తర్వాత మాతృదేశంపై ప్రేమతో విద్యార్థులను ఆదుకోవాలనే సంకల్పించారు. ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపేస్తున్న విద్యార్థులకు చదువు కొనసాగించేందుకు వారికి అయ్యే ఖర్చులను తానే భరిస్తున్నారు. మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానాచార్యులుగా విధులు నిర్వహిస్తున్న చిన్ననాటి స్నేహితుడు రఘునాథ్ సలహా మేరకు పేద విద్యార్థులకు బీటెక్, బీఫార్మసీ, సీఏ, మొదలైన విద్యకు అయ్యే ఖర్చును తానే భరిస్తున్నారు.

ఏటా రూ.85 వేలు అందజేత

2010 సంవత్సరంలో తన తల్లిదండ్రులైన కేశవరెడ్డి, ప్రమీలమ్మ పేర ట్రస్టును ఏర్పాటు చేసి ఇక్కడ ఉంటున్న వారి కుటుంబికులను వ్యవస్థాపకులుగా చేశారు. 2010 నుంచి ఇప్పటి వరకు వారు ఏటా రూ. 85 వేల రూపాయలను వివిధ కేటగిరిల కింద చదువుతున్న విద్యార్థులకు ఖర్చుగా అందిస్తూ తమ వంతు సేవలందిస్తున్నారు.



మల్దకల్‌లో బీటెక్ విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా... మనకు తెలిసిన పేరే... మరి తెలియని ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్‌, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రొనాస్‌ ట్విన్‌ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్‌ టవర్‌ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్‌ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందింది దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్‌ చిల్లీ పేస్ట్‌, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్‌
కరెన్సీ: మలేషియన్‌ రింగెట్‌
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్‌

జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్‌ ఛాంబర్‌) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్‌ ఛాంబర్‌ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్‌. స్థానికులు మాత్రం డాలర్‌ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్లు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్‌, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాబాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్‌ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్‌. పట్నాయక్‌, ఖమ్మం

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్‌, పొన్కల్‌

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారి పోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్‌, వరంగల్‌; ఎడిటర్‌, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది

- ఎమర్సన్‌

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్‌: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్‌!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- పి.వి.రమణకుమార్‌, చిలకలూరిపేట


అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH
2. FOREHEAD
3. WORM

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

అక్షరాలా బొమ్మ



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

నిధులున్నా.. నిర్లక్ష్యమేనా?

నిధులున్నా ఎత్తిపోతల పథకాలకు గ్రహణం వీడటం లేదు. ఉమ్మడి జిల్లాలో 11 ఎత్తిపోతల పథకాలకు రూ.12.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మార్చిలో టెండర్లు ఖరారైనా పనులకు మోక్షం లభించడం లేదు. ప్రధానంగా కృష్ణా మండలంలో ఆరు ఎత్తిపోతల పథకాలు, జోగులాంబ జిల్లాలో రెండు, వనపర్తి జిల్లాలో రెండు పథకాలకు టెండర్లు పూర్తయ్యాయి. టెండరు దక్కించుకున్న గుత్తేదారు రెండు నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉంది. కాగా టెండరు ప్రక్రియ పూర్తయినా పనులు సాగడం లేదు.



ముడుమాల్ బి ఎత్తిపోతల పథకం

- ఎత్తిపోతల పథకాలకు టెండర్లు ఖరారైనా సాగని పనులు
- ఐడీసీలో మూలుగుతున్న రూ.కోట్ల నిధులు

న్యూస్‌టుడే , కృష్ణా

ప్రధానంగా అప్పట్లో వేసిన అంచనాలకు మార్కెట్ ధరలకు పొంతన లేకపోవడంతో గుత్తేదారులు ముందుకురావడం లేదని తెలిసింది. ఖరీఫ్ ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. కాగా నేటికీ అతీగతి లేదు.

చేయాల్సిన పనులు ఇవీ..: ఎత్తిపోతల పథకాలు దాదాపు 40 ఏళ్ల కిందట ఏర్పాటు చేశారు. ఆ మోటార్లకు ప్రస్తుతం విడి భాగాలు లభించడం లేదు. దీంతో అన్ని పథకాలలో మోటార్లు , పంపులు మార్చి కొత్తవి ఏర్పాటు చేయాలి. అలాగే విద్యుత్తు నియంత్రికలు, కేబుళ్లు స్టార్టర్లు మార్చాల్సి ఉంటుంది. సీసీ కుంట ఎత్తిపోతల పథకంలో కాలవ లైనింగ్ పనులు చేయాల్సి ఉంది. కాగా ఇక్కడా పనులు చేయడానికి ముందుకు రాక పోవడం గమనార్హం.

టెండరు పూర్తయినవి..

పథకం	లిఫ్టులకు మంజూరైన నిధులు..
కృష్ణా	రూ. 36.00 లక్షలు
గుడేబల్లూర్	రూ. 1.13 కోట్లు
మురహరిదొడ్డి	రూ1.64. కోట్లు
ముడుమాల్ ఎ	రూ. 1.36 కోట్లు
ముడుమాల్ బి	రూ. 1.62 కోట్లు
కురుమూర్తి	రూ. 4.16 కోట్లు
బుడమర్సు 1	రూ. 1.03 కోట్లు
చల్లపాడు	రూ. 47 లక్షలు

పనులు ప్రారంభమయినవి..

మద్దూరు	రూ.4.25 లక్షలు
రామన్‌పాడు 1	రూ.8 లక్షలు
తంగడిగి	రూ.68.50 లక్షలు ఒప్పందం మాత్రమే అయింది.

ఇబ్బందులు పడుతున్నాం.. : మురహరిదొడ్డి ఎత్తిపోతల పథకం, మొదటి, రెండో దశలలో మోటార్లు పంపులు మరమ్మతుకు గురయ్యాయి.. మూడువేల ఆయకట్టు ఉండగా 500 ఎకరాలకు కూడా నీరందించలేకపోతున్నాయి. భారీ నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి వివరించాం. నిధులు ఉన్నాయని చెబుతున్నారు. టెండర్లు అయ్యాయని చెబుతున్నారు. కానీ గుత్తేదారు ఎవరనేది చెప్పడం లేదు. రోజు రోజుకూ ఆయకట్టు తగ్గిపోతోంది. *- వెంకటేశ్, మురహరిదొడ్డి ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు*

టెండరు వేశాక కాదంటే ఎలా..: ఒకసారి గుత్తేదారు టెండరు దక్కించుకున్నాక పని చేయాల్సిందే. నిబంధనలు చూడకుండా ఎలా టెండరు వేస్తారు. టెండరు దక్కించుకుని పని చేయకపోతే మూడు సార్లు నోటీసులు ఇస్తాం. స్పందించకపోతే టెండరు రద్దు చేసి మరోసారి పిలవడం జరుగుతుంది. కృష్ణా మండలంలోని ముడమాల్ ఎ,ముడుమాల్ బి,గుడేబల్లూర్, పథకాలకు సబంధించిన టెండర్లు శనివారం తెరిచాం. వివరాలు సోమవారం వెల్లడిస్తాం. పూర్తి స్థాయిలో పరిశీలించాకే టెండర్లు ఖరారవుతాయి. అంచనాలు రూపొందించడానికి నిపుణుల కమిటీ ఉంటుంది. వారి ఆదేశాల మేరకే ముందుకు వెళ్లడం జరుగుతుంది. *- లక్ష్మారెడ్డి, ఎస్‌ఈ, ఐడీసీ*

నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

ఏదుట్ల(గోపాల్‌పేట), న్యూస్‌టుడే : మండలంలోని ఏదుట్లకు చెందిన సత్యం(40) అనే వ్యక్తి శనివారం ఉదయం ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన సత్యం, శాంతమ్మ భార్యాభర్తలు. వీరికి పదేళ్ల వయసున్న కుమారుడున్నాడు. శుక్రవారం భార్యాభర్తలు గొడవపడ్డారు. అదేరాత్రి తాడు తీసుకొని ఉరేసుకునేందుకు సత్యం ప్రయత్నించడంతో అక్కడున్న వారు తప్పించారు. శనివారం తెల్లవారుజామున భార్య బహిర్భూమికి వెళ్లిన సమయంలో ఇంట్లోనే కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. తీవ్ర కాలిన గాయాలతో వనపర్తికి తరలించారు. ఆసుపత్రికి వెళ్లేవరకే సత్యం మరణించాడు. సంఘటనపై సంత్యం తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సైదులు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా : ఇద్దరి మృత్యువాత

గోపాల్‌పేట, న్యూస్‌టుడే : సంతోషంగా గడపాల్సిన రెండు కుటుంబాల్లో పండగపూట విషాదం నెలకొంది. ట్రాక్టరు అదుపు తప్పి ఇద్దరు మరణించిన సంఘటన శుక్రవారం రాత్రి 10గం.ల సమయంలో గోపాల్‌పేట శివారులో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై సైదులు తెలిపిన వివరాలు.. మెట్టుపల్లి హనుమన్నకు చెందిన ట్రాక్టరుపై మిట్టదొడ్డికి చెందిన రాజు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ ట్రాక్టరులో వనపర్తి శివారులోని బట్టీ నుంచి శుక్రవారం సాయంత్రం ఇటుకలను రేవల్లికి తీసుకెళ్లారు. ఇటుకలను ఎత్తడానికి, దించడానికి మండలంలోని చెన్నూరు తండాకు చెందిన సునీత, జయమ్మ కూలీలుగా వెళ్లారు. రేవల్లిలో పొద్దుపోయిన తర్వాత ఇటుకలను దించి రాత్రి ఖాళీగా ట్రాక్టరు తిరిగి వనపర్తి వైపునకు వస్తుండగా.. గోపాల్‌పేట శివారులోని దేవరగుట్టను దాటాక ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు కిందికి వెళ్లింది. అక్కడ ఇంజన్ మాత్రమే పల్టీ కొట్టింది. ప్రమాదంలో ట్రాక్టరు డ్రైవర్ రాజు(35), సునీత(24) ఇంజిన్ కింద పడి అక్కడికక్కడే మరణించారు. మరో మహిళ జయమ్మ(22) పక్కకు పడటంతో ఆమె కాలు, చెయ్యి విరిగి ప్రాణాలతో బయటపడింది. విషయం తెలిసిన వెంటనే ఎస్సై సైదులు సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిశీలించారు. విషయాన్ని సీఐ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయనా హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీసేవరకు ఇక్కడే ఉన్నారు. పొక్లెయిన్ రప్పించి ట్రాక్టరు ఇంజిన్‌ను కొద్దిగా పైకెత్తి డ్రైవర్ రాజు, సునీత మృతదేహాలను వెలికితీశారు. ట్రాక్టర్ డ్రైవర్ రాజుది గద్వాల ప్రాంతంలోని మిట్టదొడ్డి గ్రామం. రెండేళ్లుగా ట్రాక్టరును నడుపుతూ భార్యాపిల్లలను పోషించుకుంటున్నాడు. రాజుకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు. మరణించిన సునీతకు ముగ్గురూ ఆడపిల్లలే. ఆమెకు ఏడాదిలోపు పాప ఉంది. గాయపడిన జయమ్మను మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్‌కు తరలించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం సాయంత్రం వరకు వనపర్తి ఏరియా ఆసుపత్రివద్ద ట్రాక్టర్ యజమానులు, మరణించిన డ్రైవర్, మహిళా కూలీల బంధువుల మధ్య చర్చలు జరిగాయి.


డ్రైవర్ రాజు, సునీత మృతదేహాలు

పండగపూట విషాదం

విద్యుదాఘాతంతో ముగ్గురి దుర్మరణం

పండుగపూట ఆ కుటుంబాల్లో విషాదం అలుముకుంది.. వేర్వేరుచోట్ల కరెంటు ముగ్గురి ప్రాణాలను బలి తీసుకొంది.. వినాయక పూజ కోసం గరిక తెచ్చేందుకు వెళ్లగా వనపర్తి మండలంలో విద్యుత్తు తీగల రూపంలో ఇద్దరిని మృత్యువు కబళించింది. ఇంట్లో మోటారు ఆన్ చేస్తుండగా మరికల్‌లో ఒకరు విద్యుదాఘాతం సంభవించి దుర్మరణం చెందారు.. శుక్రవారం ఒక్కరోజే ముగ్గురు మృతి చెందడంతో పండుగపూట ఆయా కుటుంబాల్లో విషాదం నింపింది..


కిశోర్ మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి, చిత్రంలో చిన్నారెడ్డి తదితరులు

జొన్నకంకులు, గరికకు వెళ్లి ఇద్దరు యువకులు..

శ్రీనివాసపూర్(వనపర్తి గ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని పీర్లగుట్టలో పండగపూట విషాదం నెలకొంది. ఉదయం నుంచి తోటి స్నేహితులతో కలిసి వినాయక ప్రతిమ, మండపం తయారీలో పాల్గొన్న యువకులు పూజకు కావాల్సిన జొన్నకంకులు, గరికను తెచ్చేందుకు శుక్రవారం వెళ్లగా విద్యుత్తు తీగల రూపంలో మృత్యువు కబళించింది. బాధిత కుటుంబసభ్యులు నక్క-శాంతమ్మ, లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనపర్తి వలయాధికారి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు.. వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట శాంతినగర్‌కాలనీకి చెందిన కిశోర్(19), శ్రీకాంత్(16) కాలనీలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు తోటి స్నేహితులతో కలిసి నిర్ణయించారు. కావాల్సిన జొన్నకంకులు, గరిక కోసం మండలంలోని శ్రీనివాసపూర్ సమీపంలో గొల్లబాలస్వామి పొలానికి వెళ్లారు. రైతు అప్పటికే జొన్న చేనుకు రక్షణగా విద్యుత్తు తీగలను ఏర్పాటు చేశారు. తీగలను గమనించకుండా పొలంలోకి వెళ్లిన కిశోర్, శ్రీకాంత్ విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. వీరితోపాటు వచ్చిన స్నేహితులు వారి కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. ఈ మేరకు రైతు బాలస్వామిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. కిశోర్ వనపర్తిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్, శ్రీకాంత్ వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ఇద్దరు విద్యార్థులు విద్యుదాఘానికి గురై చనిపోయిన సంఘటనతో వనపర్తిలో విషాదం అలముకుంది. పీర్లగుట్టకు చెందిన బుడ్డన్న, లక్ష్మమ్మ కుమారుడు కిశోర్, ఇదే కాలనీకి చెందిన వెంకటయ్య, శాంతమ్మ కుమారుడు శ్రీకాంత్ చనిపోవడంతో తోటివారు విషాదంలో మునిగిపోయారు.


శ్రీకాంత్ మృతదేహం

నాయకుల పరామర్శ..

విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే శాసనసభ్యుడు చిన్నారెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి కిశోర్, శ్రీకాంత్ కుటుంబసభ్యులను పరామర్శించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి వచ్చారు. జడ్పీటీసీసభ్యుడు వెంకటయ్య, తెదేపా జిల్లా అధ్యక్షుడు బి.రాములు, భాజపా నాయకులు పరామర్శించారు. నిరంజన్‌రెడ్డి ఇచ్చిన రూ.10వేలను బాధిత కుటుంబసభ్యులకు తెరాస నాయకులు ఇచ్చారు.

ఇంట్లో నీళ్లు పడుతుండగా వ్యక్తి ..


శ్రీనివాస్‌గౌడ్ మృతదేహం

కన్మనూర్ (మరికల్) : ఇంట్లో నీళ్లు పడుతుండగా శుక్రవారం ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. .వారిది పేద కుటుంబం.. కుమారుడికి, తండ్రికి గుండెజబ్బు రావడంతో రూ.లక్షలు ఖర్చు చేసుకొని బాగు చేసుకున్నారు. వెంటనే తల్లికి పక్షవాతం రావడంతో తల్లిదండ్రులు ఇద్దరు మంచానికే పరిమితం అయ్యారు. సాక్షరభారత్ సమన్వయకర్తగా పని చేస్తూ ప్రైవేటుగా మరో దుకాణంలో పనిచేసి భార్య, ఇద్దరి కొడుకులను, తల్లిదండ్రులను పోషిస్తూ జీవనం సాగిస్తున్న శ్రీనివాస్‌గౌడ్‌ను విధి వెక్కిరించింది. కొళాయి నుంచి నీటిని పట్టుకోవడానికి ఏర్పాటు చేసుకున్న మోటార్ నుంచి విద్యుదాఘాతం సంభవించి కుటుంబానికి పెద్దదిక్కు ప్రాణాలు కోల్పోయారు. మరికల్ మండలం కన్మనూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్(33) సాక్షర భారత్ సమన్వయకర్తగా పని చేస్తూ ఔషధ దుకాణంలో పనిచేస్తున్నారు. ఇంటి వద్ద కొళాయి నుంచి నీళ్లు వస్తుండటంతో ఎప్పటి మాదిరిగా ఏర్పాటు చేసుకున్న చిన్న మోటార్‌ను ఆన్ చేశారు. ఆ సమయంలో విద్యుదాఘాతం తగలడంతో కొన ఊపిరితో ఉండటంతో గ్రామంలో ఇరుగుపొరుగు వారు వెంటనే ప్రైవేట్ వాహనంలో జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. భర్త మృతిని తట్టుకోలేక భార్య లావణ్య స్పృహ కోల్పోవడంతో ఆమెను ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న శ్రీనివాస్‌గౌడ్ మృతి చెందడంతో మంచానికి పరిమితమైన తల్లిదండ్రులు వెంకటమ్మ, వెంకటయ్యగౌడ్ రోదనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

ప్రతిభ

వృక్షశాస్త్రం

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్క స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ-I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు | మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

2 × 10 = 20 M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటా సెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

6 × 4 = 24 M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

8 × 2 = 16 M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja <u>staked</u> Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was <u>to be</u> punished.
3) He is liable <u>to be</u> punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted <u>to be</u> a patriot.
2) You have to develop proper instructions <u>to be</u> given to it.
3) They are <u>to be</u> get the same place.
4) Two chlorine atoms has <u>to be</u> an s-p bond.
5) To be or not <u>to be</u> is the problem.
6) Do you like <u>to be</u> let alone?



7) Cause <u>to be</u> done.
8) Right <u>to be</u> elected and hold office.
9) If the United Nations is <u>to be</u> a universal organisation in the true sense.
10) Who are accepted <u>to be</u> a legal personality.
11) The proposition seems <u>to be</u> unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference in this ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are <u>awards</u>. Rewards are things given to people for their <u>particular achievements</u>.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) <u>While</u> her sister <u>was singing</u>, she <u>was dancing</u>.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.



మాట్లాడుతున్న కొత్తకోట దయాకర్‌రెడ్డి

మన నీళ్లు మనకు దక్కేలా కలసి పోరాడుదాం / తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి

దేవరకద్ర, న్యూస్‌టుడే : మన నీళ్లు మనకు కావాలి.. అందుకు పార్టీలకతీతంగా సమష్టిగా పోరాడుదామని మాజీ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తకోట దయాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దేవరకద్రలోని శ్రీనివాసగార్డెన్‌లో పాలమూర్ అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి అధ్యక్షతన ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెరాస ప్రభుత్వ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు నీటివాటా పంపకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని అడిగేందుకు, ఎడారిగా మారనున్న పాలమూరు జిల్లాను రక్షించేందుకు, నాయకులు పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ ఎమ్మెల్యేలు స్పందించాలన్నారు. మంత్రులు నిబంధనలకు విరుద్ధంగా జూరాల నుంచి వరద కాల్వలు తెరిచి నీటిని ఇతర జిల్లాలకు తరలిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తక్షణమే వరద కాల్వల ద్వారా నీటి తరలింపును నిలిపేసి పంటలు ఎండుతున్న కోయిల్‌సాగర్ ఆయకట్టుకు నీటిని వదలాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలమూరు జిల్లాపై ఎందుకు వివక్షచూపుతున్నారని ప్రశ్నించారు. రాఘవచారి మాట్లాడుతూ.. నీటి వాటాల్లో తేడాతో ఎడారిగా మారనున్న ఉమ్మడి పాలమూర్ జిల్లా రైతాంగాన్ని కాపాడేందుకు ఈ నెల 28న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా, నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ప్రతిపక్షపార్టీలు, ప్రజాసంఘాలు పాల్గొని సీఎంపై ఒత్తిడి తేవాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు సీహెచ్ రాంచందర్, ఖలీల్, హనీఫ్, వేణుగోపాల్, భాజపా కన్వీనర్ నారాయణరెడ్డి, తెదేపా, కాంగ్రెస్ నాయకులు రాందాస్, ఆదిహన్మంతురెడ్డి, వజీర్‌బాబు, బాల నర్సిములు, జగన్, రంగయ్యగౌడ్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ. 6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ. 8:00, 12:30, రా. 8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, 10:30, సా. 4:00, రా. 7:00)
- ★ డా.ఈటీవి - (ఉ. 9:30, 11:00, మ. 3:30, సా. 6:30)
- ★ మానస (ఉ. 10:00, మ. 12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ. 2:00)
- ★ ఆయుష్ (మ. 2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా. 9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా. 9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్బ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రీప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: అమ్మాయిలకే అందలం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: విరాట్ కోహ్లి, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: అమ్మాయిలకే అందలం, 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: విరాట్ కోహ్లి, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

[SVBC] **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

[భక్తి TV] **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

[Zee Telugu] **ఉదయం:** 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, **మధ్యాహ్నం:** 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, **సాయంత్రం:** 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్-2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

[Maa] **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్త మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

[Gemini] **ఉదయం:** 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

[HBO] **ఉదయం:** 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **మధ్యాహ్నం:**01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, **రాత్రి:** 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

[Star Movies] **ఉదయం:** 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

[WB logo] **ఉదయం:** 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

[Zee Cinema] **ఉదయం:** 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. సమగ్ర సస్యరక్షణలో ఎరల ప్రాధాన్యం
2. డ్రమ్‌సీడర్‌తో వరి సాగు - ప్రయోజనాలు
3. పాడిపశువుల పోషణలో జాగ్రత్తలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



పచ్చిరొట్ట పైర్లకు ఉండాల్సిన లక్షణాలు: తక్కువ రోజుల్లో పెరిగి ఎక్కువ పచ్చిరొట్టను ఇచ్చేలా ఉండాలి. అన్ని రకాల నేలల్లో త్వరగా పెరిగి, కలుపు పెరుగుదలను అరికట్టేదిగా ఉండాలి. నేలలో కలియదున్నినప్పుడు త్వరగా కుళ్లి భూమిలో కలిసేలా ఉండాలి. పప్పుజాతికి చెందిన పచ్చిరొట్టయితే గాలి లోని నత్రజనిని స్థిరీకరించి నేల సారాన్ని పెంచుతుంది.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

- ★ విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.
- ★ నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.
- ★ తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడిదోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.
- ★ ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు
- ★ మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.
- ★ దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్‌ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.



- ★ ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు

ఆరుతడి వరి సాగులో అవరోధాలు

- ★ విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి
- ★ ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది
- ★ మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80-100 మి.లీ. బిస్‌పైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు
- ★ చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి ఆర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

- ★ ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.
- ★ ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.
- ★ భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమిపై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.
- ★ కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.
- ★ కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు. పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.
- ★ ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్



అటవీశాఖలో కొలువుల జాతర

- ఉమ్మడి జిల్లాలో 204 బీట్ అధికారుల పోస్టులు
- 13 సెక్షన్ అధికారుల పోస్టులు ఖాళీలు
- దరఖాస్తులు స్వీకరిస్తున్న టీఎస్‌పీఎస్సీ

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)

అటవీశాఖలో కొలువుల సందడి మొదలు అయింది.. హరితహారం కార్యక్రమం ప్రారంభమైన తరవాత సిబ్బంది లేక సతమతమవుతున్న శాఖకు ఈ ప్రకటన కొంత ఊరటనిచ్చింది.. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో 204 బీట్ అధికారులు.. 13 సెక్షన్ అధికారుల పోస్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ ప్రకటన విడుదల చేసింది.. ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించింది.. దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబరు 12 కాగా, ప్రకటన వెలువడడంతో అభ్యర్థులు అందరూ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.. కోచింగ్ సెంటర్‌లు సైతం అభ్యర్థులను ఆకర్షించే విధంగా ప్రకటనలు రూపొందించి శిక్షణలకు వచ్చే విధంగా చేస్తున్నారు.. ఈ సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయితే ఉమ్మడి జిల్లా పరిధిలో అటవీశాఖలో ఉన్న ఉద్యోగులపై పని భారం తగ్గనుంది..

అటవీశాఖ బీట్ అధికారుల ఖాళీలు

మహబూబ్‌నగర్‌లో..:

- జనరల్- 42
- మహిళ..: 24

మొత్తం..: 66

అచ్చంపేట (జనరల్):

- జనరల్ : 58
- మహిళ : 30

మొత్తం : 88

అచ్చంపేట (ఏజెన్సీ) : 50

కేటగిరీ వారీగా ఇలా..:

- మహబూబ్‌నగర్ అటవీ శాఖ పరిధిలో ఓసీ జనరల్ (21), మహిళ (12), ఎస్సీ జనరల్ (6), మహిళ (4), ఎస్టీ జనరల్ (2), మహిళ (1), బీసీ-ఎ జనరల్ (2), మహిళ (2), బీసీ-బీ జనరల్ (4), మహిళ (3), బీసీ-సి జనరల్ (1), బీసీ-డి జనరల్ (4), మహిళ (1), బీసీ-ఈ జనరల్ (2), మహిళ (1).
- **అచ్చంపేట జనరల్ విభాగంలో.. :** ఓసీ జనరల్ (29), మహిళ (14); ఎస్సీ జనరల్ (8), మహిళ (4), ఎస్టీ జనరల్ (4), మహిళ (3), బీసీ-ఎ జనరల్ (5), మహిళ (2), బీసీ-బీ జనరల్ (5), మహిళ (4), బీసీ-సీ (1), బీసీ-డి జనరల్ (4), మహిళ (2), బీసీ-ఈ జనరల్ (2), మహిళ (1).
- **అచ్చంపేట (ఏజెన్సీ) :** ఎస్టీ జనరల్ (31), మహిళ (19)

సెక్షన్ అధికారుల ఖాళీలు

- **మహబూబ్‌నగర్ :** ఓసీ జనరల్ (2), ఎస్సీ జనరల్ (1)
- **అచ్చంపేట (జనరల్) :** ఓసీ జనరల్ (2), మహిళ (2), ఎస్సీ జనరల్ (1), బీసీ-ఎ జనరల్ (1), బీసీ-బి జనరల్ (1)
- **అచ్చంపేట (ఏజెన్సీ) :** ఎస్టీ జనరల్ (1), ఎస్టీ మహిళ (2)

గెజిటెడ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



సభ్యులకు సభ్యత్వం అందజేస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి రాజేందర్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలో పని చేస్తున్న గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి రాజేందర్ అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, ఆరోగ్య మంత్రితో చర్చించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని చెప్పారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా గెజిటెడ్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త జిల్లాల్లో డిప్యూటీ పారా మెడికల్, కమ్యూనిటీ ఆరోగ్య అధికారుల పోస్టులను పెట్టాలని అన్నారు. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సీపీఎస్ ఉద్యోగుల పోరాటానికి పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామన్నారు. సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణాగౌడ్ మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దుతోపాటు 2018 పీఆర్సీ ఏర్పాటు కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తామని అన్నారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. హరిశ్చంద్రారెడ్డి, జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు డా. రాంకిషన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు భీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవిశంకర్‌లు పాల్గొన్నారు.

ప్రాణాంతక జబ్బుల నుంచి రక్షణకే ఎంఆర్ టీకా

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : ప్రాణాంతక జబ్బుల నుంచి రక్షణకే మీజిల్స్ రుబెల్లా టీకా అని స్త్రీ, శిశు సంక్షేమశాఖ రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ విజయేందిర బోయి, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కమిషనర్ వాకాటి కరుణ అన్నారు. శనివారం వారు హైదరాబాదు నుంచి స్త్రీ, శిశు సంక్షేమశాఖ రాష్ట్ర సంయుక్త సంచాలకురాలు లక్ష్మీదేవితో కలిసి జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖ అధికారులు, సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తట్టు, రుబెల్లా టీకా ఎంతో కీలకమైనదని అన్నారు. మన దేశంలో చిన్న పిల్లల మరణాలకు తట్టు, రుబెల్లా వ్యాధులు ఎక్కువ కారణమని తెలిపారు. జాతీయ టీకా కార్యక్రమంలో వీటిని చేర్చడం ఇప్పటికే ఆలస్యమైందన్నారు. టీకాలు ఇప్పటికే ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇప్పించినా సరే.. మరోసారి అందించాలన్నారు. తట్టు, రుబెల్లా దేశం నుంచి పోవాలంటే కచ్చితంగా చిన్నారులందరికీ ఈ టీకా ఇవ్వాల్సి ఉంటుందని అప్పుడే వీటిని పూర్తిగా నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు నిర్మాణాత్మకంగా ఆలోచించాలని, ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. ముఖ్యంగా వలస వెళ్లేవారు, బట్టీల వద్ద పనిచేసే కార్మికులు, ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనం గడిపేవారి పట్ల అత్యంత శ్రద్ధ చూపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే వారితో పాటు అంగన్‌వాడీల బయట ఉండే చిన్నారులను గుర్తించి వారికి అంగన్‌వాడీ కార్యకర్త టీకా ఇప్పించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ బలోపేతానికి చేపడుతున్న, చేపట్టాల్సిన అంశాలతోపాటు పౌష్టికాహారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అంగన్‌వాడీ ప్రాజెక్టుల వారీగా చిన్నారుల వివరాలు స్త్రీ, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖ జిల్లా ఈవో సుజాత, సీడీపీవోలు శాంతిరేఖ, శైలశ్రీ, ఎలిజిబెత్, నర్గీస్ వివరించారు. ఏడు ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 81,311 మంది చిన్నారులకు మీజిల్స్ రూబెల్లా వేయించాల్సి ఉందన్నారు.

టమాట పండింది..
రైతు మోము విరిసింది

- అర ఎకరాకు రూ.2.38 లక్షల సంపాదన
- డిమాండ్ గుర్తించి లాభపడ్డ అన్నదాత



టమాటకు మందు అందిస్తున్న కూలీలు

జిల్లా అంతట కరవు ఛాయలు.. అన్నదాతల ఆందోళన ప్రత్యక్షంగా కనపడుతూనే ఉంది.. మొక్కజొన్న సాగు రైతు బక్కచిక్కి ఏడుస్తున్నాడు.. వరిని నమ్మిన రైతన్న వలస వెళ్లడానికి సిద్ధమవుతున్నాడు.. పంటలు సాగు చేయని రైతు దిక్కులు చూస్తున్నాడు.. కాని హన్వాడ మండలం సల్లోనిపల్లికి చెందిన రైతు ఇతనమోని శ్రీనివాసులు మాత్రం ఈ కరవులోను డిమాండ్ ఉన్న పంటను గుర్తించారు.. కేవలం అరెకరాలో టమాటను సాగు చేసి ఇప్పటి వరకు రూ.2.38 లక్షలను సంపాదించారు..

న్యూస్‌టుడే, హన్వాడ

శ్రీనివాసులుకు ఎనిమిది ఎకరాల పొలం ఉండగా అందులో అర ఎకరంలో టమాటను సాగు చేశారు. మేలో నారుమడి చల్లుకున్న ఆయన రోహిణి కార్తెలో నారును పెట్టారు.. సస్యరక్షణ, కలుపు తీత, పురుగు మందుల వాడకం మామూలే. నెల రోజుల క్రితం బహిరంగ మార్కెట్లో టమాట ధరలు ఒక్కసారిగా రూ. 40 నుంచి వందకు ఎగబాకాయి. ఆ సమయంలో ఆయన పాలమూరు రైతు బజార్‌కు టమాటను తరలించారు. డిమాండ్‌ను బట్టి కిలో రూ. 40 నుంచి వంద వరకు అమ్ముకోగా రోజుకు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల నగదు చేతికి వచ్చింది. ఇలా ఆయన 20-25 రోజుల్లోనే రూ. 2.38 లక్షల టమాటను మార్కెట్‌లో అమ్ముకున్నారు. కేవలం అర ఎకరాలో ఈ మొత్తాన్ని సంపాదించారు. ఇంకా ఎంత లేదన్నా మరో రూ. 68 వేలను సంపాదిస్తానని చెప్పారు. ప్రస్తుతం ఉన్న తోటకు మళ్లీ మందులను పెడుతున్నారు. నిత్యం మార్కెట్‌కు టమాటను తరలిస్తున్న ఈయన ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం రూ. 14,600 మాత్రమే అని చెప్పారు. తోటను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారి చంద్రమౌళి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రైతు చెప్పినదాంట్లో వాస్తవం ఉందన్నారు. అయినా రైతు మరో రూ. లక్ష వరకు నష్టపోయారని చెప్పారు. తోటలో ఇష్టానుసారంగా టమాటలను పడవేయడంతోపాటు మందుల్ని సక్రమంగా పిచికారీ చేయలేదని చెప్పారు.



నెత్తిన టమాట తట్టతో శ్రీనివాస్

- రైతు శ్రీనివాసులు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఏటా అర ఎకరా పొలంలో రూ. 30 నుంచి రూ. 40 వేల వరకు పండించే వాడినని ఈ ఏడాది మార్కెట్‌లో ఊహించినదానికంటే ఎక్కువ ధరలు వచ్చాయన్నారు. వచ్చిన డబ్బుతో ఉన్న కొద్దిపాటి అప్పులన్నీ తీర్చామని, పొరుగిళ్లవారికి అవసరాల కోసం ఇచ్చామన్నారు. తన జీవితంలో ఇంత తక్కువ వ్యవధిలో ఇంత మొత్తం ఎప్పుడు తన చేతికి రాలేదని గర్వంగా చెప్పారు.

పార్వతీ తనయుడికి ప్రణతి



ఇటిక్యాల : పూజల్లో ఎమ్మెల్యే సంపత్‌కుమార్



అయిజ : పూసల వినాయకుడు



ఇటిక్యాల : పదో పటాలంలో పూజలు నిర్వహిస్తున్న అసిస్టెంట్ కమాండెంట్ బి.వి.రెడ్డి



గద్వాల : కుంటవీధిలో 4500 రూపాయి నాణేలతో వినాయకుడిని ప్రతిష్ఠించిన జైశ్రీరాం యువత

జోగులాంబకు 1.47 కిలోల వెండి బిందె



వెండి బిందెను ఈవోకు అందజేస్తున్న హైదరాబాద్ భక్తురాలు

అలంపూర్, న్యూస్‌టుడే : అలంపూర్ అయిదో శక్తిపీఠమైన జోగులాంబ అమ్మవారికి శనివారం హైదరాబాద్‌కు చెందిన భక్తులు గరికపాటి జినోద్ చంద్ రాజగోపాల్ అపర్ణ దంపతులు 1.470 కిలోల వెండి బిందెను ఈవో గురురాజకు అందజేశారు. బిందె విలువ రూ.67,000 ఉంటుందని ఈవో పేర్కొన్నారు.

విచారణకు హాజరైన భరతసింహారెడ్డి

రాజోలి, న్యూస్‌టుడే : ఇసుక అక్రమ రవాణా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి శనివారం రాజోలి ఠాణాలో విచారణకు హాజరయ్యారు. మండలంలోని టి.గార్లపాడు గ్రామంలో ఇసుక తరలిస్తుండగా భరత సింహారెడ్డికి చెందిన పొక్లెయిన్, టిప్పరును పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు విషయమై ఆయన హాజరైనట్లు ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఇసుక తరలింపునకు అనుమతి ఉందా.? ఏ పని కోసం ఇసుక తీసుకెళ్తున్నారు.? వాటికి సంబంధించి దస్త్రాలు ఉన్నాయా.? అని ఆయనను విచారించినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లుగా ఆయన పేర్కొన్నారు.

సుంకేసుల డ్యాంపై నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



జలాశయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎస్సై

రాజోలి, న్యూస్‌టుడే : వినాయక ఉత్సవాల అనంతరం నిర్వహించే నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి శనివారం రెవెన్యూ, పోలీసు అధికారులు రాజోలి శివారులోని తుంగభద్ర నది వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. తుంగభద్ర జలాశయంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడా నీరు లేకపోవడంతో డ్యాం గేట్ల వద్ద దిగువ భాగంలో నిలిచి ఉన్న నీటిలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. రాయలసీమలోని గ్రామాలతో పాటు, మండలంలోని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున విగ్రహాలు నిమజ్జనానికి తరలి రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలకు చోటు లేకుండా డ్యాం పై నుంచి విగ్రహాలను కిందకు దింపేలా చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. డ్యాం పరిసరాల్లో వెలుగుల కోసం ప్రత్యేక బల్బులను ఏర్పాటు చేయాలని తహశీల్దార్ వరలక్ష్మి, ఎస్సై మధుసూదన్ రెడ్డి డ్యాం సిబ్బందికి సూచించారు. విగ్రహాల ఊరేగింపు మార్గం వెళ్లే దారులను నక్షా ద్వారా పరిశీలించారు. డ్యాం రహదారి పొడవునా బందోబస్తు ఏర్పాటు చేస్తామని, దిగువ కరకట్ట ద్వారా ఖాళీ ట్రాక్టర్లను పంపిస్తామని ఎస్సై తెలిపారు. 20 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు ఎస్సైలతో బందోబస్తు నిర్వహించనున్నట్లు ఎస్సై తహశీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉశేన్, డ్యాం లష్కర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో నెదర్లాండ్స్ బృందం పర్యటన



రామాపురంలో ప్రజలతో మాట్లాడుతున్న నెదర్లాండ్ బృందం

రామాపురం (శాంతినగర్), న్యూస్‌టుడే : ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల అధ్యయనం కోసం శనివారం వడ్డేపల్లి మండలపరిధిలోని రామాపురం గ్రామానికి నెదర్లాండ్స్‌కు చెందిన హేస్క్‌భుమ్, ఫ్రాన్స్‌బ్రుమ్ బృందం పాఠశాలలకు వచ్చి పరిశీలించారు. తల్లిదండ్రులతో మాట్లాడారు. వారి నుంచి సమాచారం సేకరించారు. ఎంవీ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర సమన్వయకర్త రాజేంద్రప్రసాద్, సర్పంచి లక్ష్మణ్, మండల సమన్వయకర్త హన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధర్నాను జయప్రదం చేయండి

గాంధీచౌక్ (గద్వాల), న్యూస్‌టుడే : కృష్ణా, తుంగభద్ర నదుల నీటిని కరవు జిల్లా అయిన పాలమూరు ప్రజలకు అందించిన తర్వాతే ఇతర జిల్లాలకు మిగులు నీటిని తరలించాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎక్బాల్‌పాషా అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు ఎత్తిపోతల పథకం పేరుతో ఇతర జిల్లాలకు నీటిని ఎత్తిపోస్తామంటే సహించేది లేదన్నారు. జిల్లాలో గతంలో అసంపూర్తిగా వున్న పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కాలువల ద్వారా రైతుల పొలాలకు నీటిని అదించాలని, నిర్వాసితుల 123 జీవో ప్రకారం నష్టపరిహారం సత్వరమే చెల్లించాలని చెప్పారు. ఈ నెల 28న గద్వాల ఆర్డీవో కార్యాలయం ముందు మహాధర్నా ఉంటుందన్నారు. పాలక పక్షం టీఆర్ఎస్ మినహాయించి అన్ని ప్రతిపక్షాల పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు, గడ్డం కృష్ణారెడ్డి, అతికూర్ రహ్మాన్, ఆనంద్, రామిరెడ్డి, రాములు, కోళ్లహుసేన్, అచ్చన్నగౌడ్, వాల్మీకి పాల్గొన్నారు.